కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం 1 సెప్టెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 149, పేజీలు 7, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

మరో మూడు వందే భారత్ రైళ్లు

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన ప్రధాని మోదీ

ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పెరిగిన కెనెక్టివిటీ

2

ఎయిమ్స్‌లో చేరిన ఏచూరి

2

వీధులన్నీ... వాగులయ్యాయి

దేశ వ్యాప్తంగా భారీ వర్షాలు, తెలుగు రాష్ట్రాలలో ఎనిమిది మంది మృతి

- వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు సెలవు ఇచ్చే నిర్ణయం కలెక్టర్లదే
- ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు
- జిల్లా కలెక్టర్లతో తెలంగాణ సీఎస్ సమీక్ష
- సహాయ చర్యల కోసం జిల్లాకు మూడు కోట్లు విడుదల చేసిన చంద్రబాబు
- మొగల్రాజపురంలో కొండ చర్యలు విరిగిపడి నలుగురు మృతి
- పలు ప్రాంతాలలో ఇళ్లలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు ప్రయత్నాలు

విజయవాడ ఆగస్ట్31(నిఘా న్యూస్) ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఎడ తెరవిలేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు వచ్చి చేరుతున్నాయి. వర్షపు నీరు రోడ్లపై ..మిగతా 2లో

సహాయ చర్యలకు... జిల్లాకు మూడు కోట్లు విడుదల

అధికారులతో వరుస సమీక్షలు నిర్వహణను అప్రమత్తం చేసిన సీఎం చంద్రబాబు

2

కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి

విజయవాడ ఆగస్ట్31(నిఘా న్యూస్) ఏపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానలు కుండపోతగా పడుతుండటంతో విజయవాడలోని మొగల్రాజపురంలో ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో నలుగురు మృతిచెందారు. ఈ ఘటనలో మేఘన, బోలెం లక్ష్మి, లాలు, అన్నపూర్ణ అనే నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కాగా, జేసీబీలు, పొకెనర్లతో సహాయక చర్యలు కొనసాగుతుండగానే మట్టి పెళ్లలు ఇంకాపడు తున్నాయి. మట్టిపెళ్లలు పడుతుండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిరది. దీంతో జేసీబీలు, పొకెనర్లను సిబ్బంది వెనక్కు తీసుకెళ్లారు. సవిరీపంలోని ఇళ్లల్లో ఉన్న స్థానికులను అధికారులు ఖాళీ చేయిస్తున్నారు. భారీగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో కొండ చరియలు మరింతగా పడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తు న్నారు. అలాగే క్రీస్తు రాజపురంలో రెండు ఇళ్లపై కొండచరియలు ..మిగతా 2లో

తెలంగాణలో... రెడ్ అలర్ట్ జారీ

పలు జిల్లాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం

2

పాక్ రేంజర్ల కుట్ర భగ్నం

బంకర్ నిర్మించడానికి పాక్ సన్నాహాలు

గురేజ్ సెక్టార్‌లో నియంత్రణ రేఖ వద్ద ఘటన

30 నుంచి 40 మంది పాక్ సైనికులను గుర్తించిన భారత ఆర్మీ

న్యూఢిల్లీ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) జమ్ముకశ్మీర్‌లోని ఎల్ఓసీ నియంత్రణ రేఖ వద్ద పాకిస్తాన్ రేంజర్ల కుట్రను భారత సైన్యం భగ్నం చేసింది. బడిపోరా జిల్లాలోని గురేజ్ సెక్టార్‌లోని నియంత్రణ రేఖకు సమీపంలో నౌషహ్రానాద్‌లో దాదాపు 30 నుంచి 40 మంది ..మిగతా 2లో

మహిళలపై నేరాల్లో సత్వర న్యాయం జరగాలి

న్యూఢిల్లీ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో సత్వర న్యాయం జరగాల్సిన అవసరాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నొక్కి చెప్పారు. సత్వర న్యాయం అనేది మహిళల భరోసాకు భద్రత ఇస్తుందని అన్నారు. ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ న్యాయవ్యవస్థను రాజ్యాంగ పరిరక్షకులుగా పరిగణిస్తున్నారని, సుప్రీంకోర్టు, న్యాయవ్యవస్థలు బాధ్యతగా వ్యవహరిస్తు న్నాయని అన్నారు. మహిళలపై అఘాయిత్యాలు, పిల్లల భద్రతపై సమాజంలో తీవ్రమైన ఆందోళన నెలకొందన్నారు. దేశంలో మహిళల భద్రత కోసం అనేక కఠినమైన చట్టాలు ఉన్నాయన్నారు. 2019 లో ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసిందని మోదీ అన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల విషయంలో జిల్లా మానిటరింగ్ కమిటీల పాత్ర చాలా కీలకమని మోదీ పేర్కొన్నారు. జిల్లా మానిటరింగ్ కమిటీల్లో డిస్ట్రిక్ట్ జడ్జ్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు ఉంటారన్నారు. న్యాయ వ్యవస్థలోని వివిధ అంశాల మధ్య సమన్వయం చేయడంలో జిల్లా కమిటీల పాత్ర చెప్పుకోదగినదని అన్నారు. జిల్లా కమిటీలు చురుకుగా ఉండాల్సిన ..మిగతా 2లో

పేదలకు విద్యను దూరం చేస్తున్న కాంగ్రెస్

1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర

కేటీఆర్, కొప్పుల విమర్శలు

హైదరాబాద్ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్తం చేసిందని బీఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టాక విద్యార్థులు లేరంటూ 1,864 ప్రభుత్వ పాఠశాలలు మూసేసే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల నియామకం, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన ..మిగతా 2లో

హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్

సాగర్‌లో బుద్ధిజమ్ థీమ్ పార్క్ అభివృద్ధి

సాగర్ వరకు ఫోర్‌లేన్ల రహదారి నిర్మాణం.. టూరిజం అభివృద్ధిపై సీఎం దృష్టి

హైదరాబాద్ ఆగస్ట్31(నిఘా న్యూస్) టూరిజం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. హైదరాబాద్ సహా నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ – నాగార్జునసాగర్ ఫోర్ లైన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్?ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ స్థాయి బుద్ధ మ్యూజియంను ఏర్పాటు చేయను న్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాగార్జున సాగర్ టూరిజంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు . ఇందులో భాగంగా హైదరాబాద్–నాగార్జున సాగర్ మధ్య ఫోర్ లేన్ రోడ్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే హుస్సేన్ సాగర్ చుట్టూ చుట్టూ స్కై వాక్ వే ..మిగతా 2లో

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేశ్ కుమార్ గౌడ్

న్యూఢిల్లీ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) కాంగ్రెస్ పార్టీ 3 రాష్ట్రాలకు పీసీసీ అధ్యక్షుల ఎంపికను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. సదరు జాబితా సిద్ధమైందనిఆదివారం ఉ దయంలోపు పేర్లను ప్రకటిస్తామని పార్టీ వర్గాలు చెబు తున్నాయి. మూడు రాష్ట్రాలకుగానూ కొత్త పీసీసీలను ఖరారు చేసినట్లు సమాచారం. పశ్చిమ బెంగాల్ పీసీసీ చీఫ్‌గా దీపాదాస్ మున్షీ, కేరళకు కేసీ వేణుగోపాల్, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ పేరు ఖరారు అయినట్లు తెలుస్తోంది. కేరళకు సంబంధించి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న కేసీ వేణుగోపాల్ స్థానంలో రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్, తెలంగాణ పార్టీ వ్యవహారాల ఇంఛార్జిగా దీపాదాస్ మున్షీ స్థానంలో ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భఘేల్‌ని నియమించనున్నట్లు తెలుస్తోంది. బొమ్మ మహేష్ గౌడ్ 1966 ఫిబ్రవరి 24న నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలం, రహత్‌నగర్‌లో జన్మించారు. విద్యార్థి దశ నుంచే ఆయన రాజకీయాల్లో క్రియాశీలంగా పని చేసేవారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొన్నాళ్లు ఉన్నారు. 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా ..మిగతా 2లో

కేసీఆర్ డెకాయిట్ కాదు

పేరులోనే ఉత్తమ్ మాటల్లో అంతా మురికి.. ఉత్తమ్ వ్యాఖ్యలపై మండిపడ్డ హరీష్ రావు

హైదరాబాద్ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) మాజీ సీఎం కేసీఆర్‌ను డెకాయిట్ అని ఉత్తమ్ సంభోదించడం ఆయన దిగజారుడు మనస్తత్వానికి నిదర్శనమని మాజీమంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన విమర్శలు గుప్పించారు. మంత్రి ఉత్తమ్‌కి హరీష్‌రావు కౌంటర్ ఇచ్చారు. శనివారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు విరీడియా సమావేశంలో మాట్లాడుతూ బూతులు మాట్లాడటంలో అన్ పార్లమెంటరీ భాషను ఉపయోగించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌కు తానేమి వెనుకబడలేనని నిరూపించాలనుకున్నావా ఉత్తమ్ అని ప్రశ్నించారు. పేరేమో ఉత్తమ్ కుమార్ మాట తీరేమో మూసీ ప్రవాహం అని హరీష్‌రావు విమర్శలు చేశారు. 'రేవంత్ నోటితో పాటూ ఉత్తమ్ నోరు కూడా ప్రక్షాళన చేయాల్సి ఉంది. జలయజ్ఞం లో ఈపీసీ కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టి ఇష్టమున్నట్లు ప్రాజెక్టుల ఆంచనా విలువలను పెంచేసి, ఏజెన్సీలకు మొబిల్కెజేషన్ అడ్వాన్స్ ఇచ్చే పద్ధతిని ..మిగతా 2లో

పార్టీ మారే ప్రసక్తే లేదన్న రోజా

తిరుమలలో శ్రీవారికి ప్రత్యేక పూజలు

2

వీధులన్నీ...వాగులయ్యాయి

తెలంగాణలో... రెడ్ అలర్ట్ జారీ

హైదరాబాద్ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాపాతం రికార్డయ్యింది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండురోజులు పలుజిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల అతిభారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లాలకు భారీ వర్షాలు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్ అలెర్ట్ ప్రకటించింది.ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములగు, కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను ప్రకటించింది. ఇదిలా ఉండగా శనివారం ఉదయం నుంచి తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోద్కొంది. కామారెడ్డి, ఖమ్మం, వరంగల్, భువనగిరి, నల్గొండ జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. కామారెడ్డి జిల్లా బోమన్‌దేవిపల్లిలో 13.7 సెంటీవిరీటర్లు, ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం 12.7 సెంటీవిరీటర్ల వర్షం కురిసిందని టీఎస్‌డీపీఎస్ వివరించింది

కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి

మొదటి పేజీ తరువాయి...

పడ్డాయి. సున్నపుబట్టీల దగ్గర కొండచరియలు పడి రెండు ఇళ్లు ధ్వంసం అయ్యాయి. ఇళ్లల్లో చిక్కుక్కున్న వారిని భయటకు తీయడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అటువైపు ఎవరు వెళ్లకుండా అధికారులు అప్రమత్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా (మైలవరం): జల దిగ్బంధంలో మైలవరం పట్టణం ఉండిపోయింది. పలు కాలనీలు నీట మునిగాయి. మైలవరం ఎర్ర చెరువుకు గండి, తారక రామనగర్‌లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. మైలవరం ప్రధాన సెంటర్‌లో మోకాళ్ల లోతులో వర్షపు నీరు ప్రవహిస్తోంది. మైలవరంలో ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. చంద్రగూడెం శివారు జంగాలపల్లిలో వర్షపు నీరు ఇళ్లలోకి చేరింది. కొండ వాగు ఉధృతికి మైలవరం – పొందుగల గ్రామాల మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బుడమేరు వరద అంతకు అంత పెరుగుతోంది.

మొదటి పేజీ తరువాయి...

నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా. ఏ. కొండూరు మండలం లోని తండాలో ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ.మండలం మండలంలోని పలు చోట్ల ప్రధాన రహదారులపై వరద నీరు ప్రవహిస్తోంది. తిరువూరు రూరల్ మండలం లక్ష్మీపురం – విసన్నపేట ప్రధాన రహదారి అలుగుపై వరద నీరు ప్రవహిస్తోంది. తిరువూరు మండలం చౌటపల్లి – జి.కొత్తూరు విప్లవ వాగుకు వరద నీరు పోటెత్తింది. దీంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈదురుగాలులతో వర్షం కురవడంతో రహదారిపై భారీ వృక్షం కూలిపోయింది. దీంతో వాహన రాకపోకలకు తీవ్రతరాయం ఏర్పడిరది. తిరువూరు నియోజకవర్గంలో గడిచిన 24 గంటల్లో నమోద్కైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. లాగే ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ల వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. అయితే బ్రెక్‌తో వాగు దాటేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి.. బ్రెక్‌తో సహాకొట్టుకుపోయాడు. చివరకు చెట్టును పట్టుకుని వరద నీటిలో సదరు వ్యక్తి చిక్కుకున్నాడు. వెంటనే గ్రామస్థులు ఆ వ్యక్తిని సురక్షితంగా వడ్డుకు చేర్చారు. అయితే వరద ప్రవాహానికి బ్రెక్ కొట్టుకుపోయింది. అల్పపీడనం ప్రభావంతో కృష్ణాజిల్లా అంతటా భారీ వర్షాలు పడుతున్నాయి. డ్రెన్లు పొంగిపొర్లుతున్నాయి. వర్షాలకు రహదారులు జలమయమయ్యాయి.

సహాయ చర్యలకు... జిల్లాకు మూడు కోట్లు విడుదల

అమరావతి ఆగస్ట్ 31(నిఘా న్యూస్) తీవ్ర వర్షాలు, తుఫాన్ ప్రభావంతో అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు కలెక్టర్లను మెచ్చరించారు. తక్షణ సహాయక చర్యలకు జిల్లాకు రూ.3కోట్ల చొప్పున విడుదల చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ఉదయం నుంచి నిరంతరం సీఎం చంద్రబాబు సవిరీక్ష నిర్వహించారు. అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకొని వర్షాల ప్రాంతాల్లో పరిస్థితులు, సహాయక చర్యలపై సవిరీక్షించారు. సీఎస్, డీజీపీ, మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీలతో సాయంత్రం మరోసారి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 మంది మృతి చెందారని అధికారులు సీఎంకు వివరించారు. బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం అందించాలని సీఎం ఆదేశించారు. ఆదివారం వర్షాలు ఉంటాయన్న సమాచారం నేపథ్యంలో ప్రతి ప్రభుత్వ విభాగం పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. శ్రీకాకుళం–విశాఖపట్నం మధ్య ఇవాళ రాత్రికి తుపాను తీరం దాటే అవకాశముందని అధికారులకు సీఎంకు వివరించారు. ఉత్తరాంధ్రలోని 3 జిల్లాల్లో తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం ఆదేశించారు. 3 జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. తుపాను తీరం దాటే సమయంలో 55 నుంచి 65 కి.విరీ వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. తీరం దాటే సమయంలో గాలుల వేగంపై స్పష్టమైన అంచనాలతో సన్నద్ధంగా ఉండాలన్నారు. ఇప్పుడు తుపాను ఎంత వేగంతో ప్రయాణిస్తుంది. ఎటువైపు వెళుతోంది అనే విషయాన్ని విశ్లేషించి అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నష్టం జరిగిన తరువాత స్పందించడం కాదు. నష్టం తగ్గించేలా అధికారుల పనితీరు ఉండాలని స్పష్టంచేశారు.హుడ్ హుడ్ తుఫాను సమయంలో అనుసరించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌ను నేడు పాటించాలని అధికారులకు సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో అధికారులు, ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. వర్షాలు తగ్గేవరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కొన్ని చోట్ల 10 నుంచి 20 సెంటీవిరీటర్ల వరకు వర్షపాతం నమోద్కొందని, ఆదివారం కూడా వర్షాలు పడతాయని తెలుస్తోంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సీఎం ప్రజలకు సూచించారు. బుడమేరులో నీటి ఉధృతి అధికంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు సీఎంకు వివరించారు. విజయవాడ నగరంలో రోడ్లపై నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు తెలిపారు.

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలి

వరద ప్రాంతాల్లో ప్రజలను హెచ్చరించండి

కలెక్టర్లకు సీఎస్ సూచనలు

హైదరాబాద్ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) వర్షాల వల్ల ఎలాంటి ఆకస్మిక విపత్తున్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్లను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్ఎంసీ, సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు, వరద ప్రజలు వెళ్లకుండా నిఘా వేయాలని చెప్పారు. ఉధృతంగా పారే వాగుల వద్ద ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి, పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండురోజులు పాటు అంత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, ఫైర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ ఎంసీ కవిరీష నర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణతో పాటు సరిహద్దుల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భారీ వర్షాలు, వరదలతోనే తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చ్కెతన్య పరచాలన్నారు. గ్రామాలు, పట్టణాల లోని మంచినీటి వనరుల్కెన ట్యాంకులు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు. వైద్య బృందాలను అప్రమత్తం చేశామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ప్రస్తుతం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు హైదరాబాద్, విజయవాడలో ఉన్నాయని ఎలాంటి అవసరం ఉన్నా ముందస్తు సమాచారం ఇస్తే పంపిస్తామన్నారు. గోదావరి, కృష్ణా నదుల పరీవాహక ప్రాంతాల్లోని జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వరదలు, వర్షాలతో కొన్ని చోట్ల చెరువులకు స్థానికులు గండ్లు పెట్టే అవకాశం ఉందని, దాంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పకుండా నీటిపారుదల శాఖ అధికారులచే పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్, నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణశాఖ, పంచాయతీ రాజ్‌శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మాన్‌సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేయడంతో పాటు మ్యాన్ హోల్స్‌ను తెరవకుండా నిఘా వేయాలన్నారు.

తక్షణ సహాయ చర్యలు చేపట్టండి

సీఎస్, డీజీపీలను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు నేపథ్యంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్యారోగ్య శాఖాధికారులు అప్రమత్తంగా ఉండేలా చూడాలని సీఎస్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సహాయక శిబిరాలకు తరలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రిజర్వాయర్ల గేట్లు ఎత్తుతున్న దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, కార్పొరేషన్, మున్సిపల్ కమిషనర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని వారిని ఆదేశించారు.

పార్టీ మారే ప్రసక్తే లేదన్న రోజా

తిరుమల ఆగస్ట్ 31(నిఘా న్యూస్) తాను పార్టీ మారుతానని జరుగుతున్న ప్రచారం ఊహాగానమేనని మాజీ మంత్రి రోజా అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో మహిళలపై జరిగిన ఘటనల పట్ల ప్రభుత్వం సిగ్గు పడాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి పాలయ్యాక మాజీ మంత్రి రోజా రాజకీయంగా తక్కువగా కనిపిస్తున్నారు. ఇటీవలి కాలంలో రోజా పార్టీ మారుతారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఏపీ రాజకీయాలకు శాశ్వతంగా గుడ్ బ్కె చెప్పనున్నారని తమిళనాడులో విజయ్ పార్టీలో చేరతారని టాక్ నడుస్తోంది. దీనిపై తొలిసారిగా ఆమె స్పందించారు. తిరుమల శ్రీవారిని రోజా ఇవాళ దర్శించుకున్నారు. అనంతరం ఆమె విరీడియాతో మాట్లాడుతూ ముచ్చుమర్రిలో ఘటన జరిగి 60 రోజులు అవుతున్నా ఆ పాప శవాన్ని ఇంకా కనిపెట్టలేక పోయారని విమర్శించారు. గుడ్లవల్లేరులోని హాస్టల్‌లో హిడెన్ కెమెరాలు పెట్టారంటూ విద్యార్థులు ఫిర్యాదు చేసినా ఏమి జరగలేదని ఎస్పీ చెప్పడం దారుణమన్నారు. ఈ ప్రభుత్వ హయంలో ర్యాగింగ్ విపరీతంగా పెరిగిందన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలు పైన పెట్టిన దృష్టిని పక్కన పెట్టి, ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంపై దృష్టి సారించాలని రోజా విమర్శించారు. పార్టీలు మారే వారిని ప్రజలు విశ్వసించరని అన్నారు ఎంత మంది పార్టీని వీడినా వైసీపీకి వచ్చిన నష్టం ఏవిరీ లేదన్నారు. మంత్రిగా ఉన్న సమయంలో రోజా వారానికోసారి తిరుమలను దర్శించుకునేవారు. పైగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నప్పుడల్లా రాజకీయ విమర్శలను ఎక్కుపెడుతూనే ఉండేవారు. అప్పట్లో రోజాపై తిరుమలలో చేస్తున్న రాజకీయ విమర్శలపై విపరీతంగా ట్రోల్స్ వచ్చాయి. అయినా సరే రోజా ఇప్పటికీ తన తీరును మాత్రం మార్చుకోలేదు. ఓటమి పాలయ్యాక మాత్రం తిరుమలకు రోజా పెద్దగా వచ్చిందే లేదు. ఇన్నాళ్లకు వచ్చి కూడా ఆమె రాజకీయ విమర్శలకు పాల్పడటం పట్ల భక్తుల నుంచి రాజకీయ పార్టీల నుంచి ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఒక వైపు భారీ వర్షాల కారణంగా రాష్ట్రమంతా అతలాకుతలమవుతుంటే దానికి సంబంధించి ఊసే లేదు కానీ రాజకీయ విమర్శలేంటని మండిపడుతున్నారు. రోజా ఓటమి పాల్కెనా కూడా ఆమెకు వివరం మాత్రం రాలేదని అంటున్నారు. మొత్తానికి రోజా అయితే పార్టీ మారే అవకాశమే లేదని తేల్చి చెప్పేశారు.

కేసీఆర్ డెకాయిట్ కాదు

మొదటి పేజీ తరువాయి...

ప్రవేశపెట్టి, నిబంధనలకు విరుద్ధంగా సర్వే, డిజ్కెన్ అడ్వాన్స్‌లను 0.5 శాతం నుంచి 3.5 శాతానికి పెంచి తెలంగాణను డెకాయిట్ చేసింది ఎవరు వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నదెవరు. విరీరు కాదా ఉత్తమ్ ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని రూ.17 వేల కోట్ల నుంచి తట్ట మట్టి ఎత్తకుండానే రూ.40 వేల కోట్లకు పెంచుకున్న సంగతిని మరచి పోయావా ఉత్తమ్. ఇగో విరీ కాంగ్రెస్ డెకాయిట్ గురించి ఇప్పటికే ఎన్నోసారు చెప్పి ఉన్నా. మళ్లీ గుర్తు చేస్తున్నానని హరీష్‌రావు తెలిపారు. 'తుమ్మిడిహట్టి బ్యారేజి నిర్మాణానికి మహారాష్ట్రతో ఎలాంటి ఒప్పందం చేసుకోకుండానే ప్రాజెక్టు పనులని 7 లింకులు, 28 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు ఖరారు చేసి తలను వదిలేసి తోక దాకా ఏక కాలంలో పనులని ప్రారంభించి అడ్వాన్స్‌లు దండుకున్నది విరీరు కాదా, 2010లో కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్‌ని రూ.40,300 కోట్లకు సవరించి పంపింది నువ్వు మంత్రిగా ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాదా' అని హరీష్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

హుస్సేన్ సాగర్ చుట్టూ స్కైవాక్

మొదటి పేజీ తరువాయి...

నిర్మించాలని నిర్ణయించారు. ట్యాంక్‌బండ్, తెలంగాణ అమరుల జ్యోతి, నెక్లెస్ రోడ్డు, సంజీవయ్య పార్కు వరకు వలయాకారంలో స్కై వాక్ వే డిజ్కెన్ చేయాలని అధికారులకు సీఎం సూచించారు. అనుభవమున్న కన్‌స్టలెన్సీలు,నిపుణులతో అంతర్జాతీయ స్థాయి నమూన డిజ్కెన్లు తయారు చేయించాలన్నారు. పర్యాటకులు ఆహ్లాదంగా గడిపేలా ఫుడ్ కోర్టులు, వివిధ స్టాళ్ల ను ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని సిటీ లో సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న బౌద్ధారామాలు, పర్యాటక స్థలాలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దనున్నారు. చారిత్రకంగా పేరొందిన ఫణిగిరి, నేలకొండపల్లి, నాగార్జునసాగర్ బౌద్ద క్షేత్రాలతో పాటు హుస్సేన్ సాగర్‌లో ఉన్న బుద్ధ విగ్రహాన్ని ఒకే టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దేశ విదేశాల్లోని టూరిస్టులను ఆకర్షించేందుకు ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశీ దర్శన్ 2.0 స్కీమ్‌లో భాగంగా బుద్ధవనం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రానికి డీపీఆర్ ను పంపించింది. రూ.25 కోట్ల అంచనాలతో బుద్ధవనంలో బుద్ధిస్ట్ డిజిటల్ మ్యూజియం అండ్ ఎగ్జిబిషన్, డిజిటల్ ఆర్కివ్స్ ఏర్పాటు చేయాలని అందులో ప్రతిపాదించింది. టితో పాటు తాజాగా ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం ను ఈ ప్రణాళిక లో భాగం చేయనుంది. నాగార్జున సాగర్ డ్యామ్ అందాలతో పాటు పరిసరాల్లోని బుద్ధవనాన్ని అంతర్జాతీయ బౌద్ధక్షేత్రంగా అభివృద్ధి చేస్తారు. నాగార్జున సాగర్ సందర్శనకు వెళ్లే పర్యాటకులు బ్యాక్ వాటర్ వరకు బోట్ లో విహారించే ఏర్పాట్లు పునరుద్ధరించాలని నిర్ణయించారు. దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు ఆకర్షించేందుకు అనువైన టూరిజం ప్యాకేజీలు రూపొందించనున్నారు. గోల్కొండ చుట్టూ ఉన్న రోడ్లన్నీ ఇరుకుగా అయ్యాయని, వాటిని విశాలంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఆక్రమణలుంటే తొలగించాలని, అక్కడున్న ఇండ్ల వాసులు, దుకాణదారులు నిరాశ్రయులు కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారికి మరో చోట పునరావాసం కల్పించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులుగా మహేశ్ కుమార్ గౌడ్

మొదటి పేజీ తరువాయి...

పని చేశారు. తొలిసారిగా 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా డిచ్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత 2013 నుంచి 2014 వరకు గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ అయ్యారు. ఆ తర్వాత 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ మహేష్ గౌడ్ పోటీ చేశారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం పీసీసీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 2018లో నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశించారు.కానీ ఆ స్థానాన్ని అధిష్ఠానం మైనార్టీలకు కేటాయించడంతో పోటీ నుంచి తప్పుకున్నారు. 2021 జూన్– 26న పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, 2022 డిసెంబర్– 10న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కార్యనిర్వాహక కమిటీలో ప్రత్యేక ఆహ్వానితుడిగా, 2023 జూన్– 20న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికల కమిటీలో సభ్యుడిగా నియమితు లయ్యారు.

పేదలకు విద్యను దూరం చేస్తున్న కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

ఆహారం అందించటంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలమయ్యారని కేటీఆర్ విమర్శించారు. ప్రమాదం అంచున ప్రభుత్వ విద్య ఉందని చెప్పుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులు మంచివి కావని హితవుపలికారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కమిటీ ఏర్పాటు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో గురుకుల పాఠశాల వ్యవస్థను కనుమరుగు చేసే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురుకుల పాఠశాలల్లో ఇప్పటివరకు 34మంది విద్యార్థులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మండిపడ్డారు. పేదపిల్లలు చనిపోతే కాంగ్రెస్ సర్కార్‌కు పట్టింపే లేదని ధ్వజమెత్తారు. పాలమాకులలో పిల్లలు కారం తిండి తినలేక రో÷%–%డడెక్కారని మండిపడ్డారు. ఇలాంటి ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని, గురుకులాల్లో మౌలిక సదుపాయాలపై రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. గురుకులాల్లో నాణ్యమైన తిండి పెట్టడం లేదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లలు చదువుతున్నారనే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించారు. సీఎం రేవంత్ రెడ్డి బడాయి మాటలు చెప్పడం తప్ప చేతలు మాత్రం లేవని ధ్వజమెత్తారు.

ఎయిమ్స్‌లో చేరిన ఏచూరి

న్యూఢిల్లీ ఆగస్ట్ 31(నిఘా న్యూస్) ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ సోకడంతో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారని శనివారం పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ఐసియులో చికిత్స పొందుతున్న ఏచూరి కోలుకుంటున్నారని వారు చెప్పారు. 72 ఏళ్ల సీతారాం ఏచూరి నుమోనియా తరహా ఛాతీ ఇన్ఫెక్షన్‌తో గస్టు 19న ఎయిమ్స్‌లో చేరారు. ఆయన వ్యాధి వివరాలను ఆసుపత్రి వెల్లడిరచలేదు. ఆయన వైద్య నిపుణుల బృందం పర్యవేక్షణలో ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతున్నారని సిపిఎం ఒక ప్రకటనలో తెలిపింది. ఏచూరికి ఇటీవలే క్యాటరాక్ట్ ఆపరేషన్ జరిగింది.

పాక్ రేంజర్ల కుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి...

పాక్ సైనికులు ఉన్నట్లు ఆర్మీ సిబ్బంది గుర్తించారు. వారి దగ్గర చాలా పరికరాలు కనిపించాయి. వారు అక్కడ ఒక బంకర్ నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారని భారత సైన్యం గుర్తించింది. విషయం తీవ్రతను గమనించిన భారత సైన్యం వెంటనే పాకిస్తాన్ ఆర్మీని హెచ్చరించింది. ఎర్రజెండా చూపి పాక్ ఆర్మీ అప్రమత్తమైంది. దీని తరువాత తేలికపాటి ఆయుధం సాయంతో రెండు రౌండ్ల కాల్పులు కూడా జరిగాయి. ఆ తర్వాత అక్కడ నిర్మాణ పనులు నిలిపివేసి పాక్ సైనికులు తిరిగి వెళ్లిపోయారు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలైనట్లు సమాచారం లేదు. ఆర్మీ అధికారులు తెలిపిన వివరా ప్రకారం పాకిస్తాన్ సైన్యం ఎల్ ఓసీలో ప్రయోజనం పొందేందుకు ఈ బంకర్‌ను నిర్మిస్తోంది. చలికాలం రాకముందే భారత సరిహద్దు నుంచి వీలైనంత ఎక్కువ మంది ఉగ్రవాదులను జమ్ముకశ్మీకి చొరబాట్లను చేయడం పాకిస్తాన్‌కు పాత అలవాటు. వీలైనంత మేరకు పెట్రోలింగ్ చేస్తూ ఇలాంటి చర్యలను ఆపేందుకు భారత సైన్యం ప్రయత్నిస్తోంది. ఇటీవల కుప్వారాలో ఆర్మీ రెండు వేర్వేరు

మల్లాపూర్ లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

నాచారం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): మల్లాపూర్ డివిజన్ లో చాలా కాలంగా పెండింగ్లో లో ఉన్న పనులను ప్రారంభించారు. సుమారుగా 93 లక్షల రూపాయలతో వ్యయంతో మల్లాపూర్ డివిజన్ పరిధిలో, ఓల్డ్ మల్లాపూర్ లోని వార్డ్ కార్యాలయం పైన రెండవ అంతస్థుకు, 33 లక్షల రూపాయలతో, దుర్గనగర్ కాలనీలో, 60 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్లో ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా అన్నారు. దుర్గ నగర్ సి సి రోడ్లు పూర్తి స్థాయిలో పనులు చేస్తామని వార్డు సభ్యురాలు పొన్నాల లలితకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు డి ఈ రూపా, ఏ ఈ శ్రవంతి, స్థానిక నాయకులు, పొన్నాల మహేందర్, యకస్వామి,రాజు, మూర్తి, నయీమ్, అఫ్జల్, మల్లేష్ కాలనీవాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

పహాడీషరీఫ్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కౌన్సిలర్ రవి అన్నారు. ఫ్రీడమ్ కప్ 2024 ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుండి క్రికెట్ టోర్నమెంట్ లో మొత్తం 24 టీములు పాల్గొనగా అందులో బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విజయం సాధించింది, భాష్యం బ్లూమ్స్ పాఠశాల రన్నర్ గా నిలిచింది. అనంతరం కార్యక్రమంలో క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బడవత్ రవి నాయక్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ స్థాయిలో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయి క్రీడలు అవకాశం కల్పిస్తుందన్నారు. టోర్నమెంట్ నిర్వహించడం వల్ల గ్రామీణ స్థాయి విద్యార్థులు వెలుగులోకి రావడం జరుగుతుంది, ఇది ఒక మంచి అవకాశం దీనిని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ మాజీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మహేశ్వరం జోనల్ సెక్రెటరీ రవి,వ్యాయామ ఉపాధ్యాయులు ఆంజనేయులు, స్వామి, శేఖర్, ప్రమోదు, సురేష్, తేజ, బ్రిలియంట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఉత్తమ సేవకు శాశ్వత గుర్తింపు

మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్

తూప్రాన్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన ప్రతి ఉద్యోగిని ప్రజలు శాశ్వతంగా గుర్తించుకుంటారని మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా తూప్రాన్ లో పోతరాజుపల్లి ప్రధానోపాధ్యాయుడు ములుగు వెంకట మధుసూదన్ పదవి విరమణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మధుసూదన్ తన పోతరాజు పల్లి ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే అద్భుతమైన పాఠశాలగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఉద్యోగ విరమణ పొందడం సర్వసాధారమని కానీవారు విధినిర్వహణ చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి అన్నారు. అందరూ ఇదే మార్గంలో మంచి సేవలను అందిస్తూ విద్యార్థులను ప్రతిభగల పౌరులుగా తీర్చిదిద్దాలని పాఠశాల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు బుచ్చానాయక్, నీలకంఠం, పాఠశాల ప్రిన్సిపాల్, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత

నల్లకుంట, ఆగస్ట్ 31 (నిఘా న్యూస్): హైదరాబాద్‌లో రెండు రోజులపాటు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ వై.అమృత సూచించారు. శనివారం నల్లకుంటలోని కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ తోపాటు రాష్ట్రవ్యాప్తంగా అతిభారీ వర్షాలు పడుతున్నాయని, వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ను జారీ చేసిందని తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి బయటకు రావొద్దని సూచించారు. ప్రధానంగా నల్లకుంట డివిజన్ లోని హుస్సేన్ సాగర్ వరద నీటి కాలువ పరిసరాల్లో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. మ్యాన్ హోల్ మూతలు తెరవ వద్దని, కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని కార్పొరేటర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా ఏదైనీ సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సహాయ కార్యక్రమాలు చేపడతామని కార్పొరేటర్ అమృత తెలిపారు.

హెచ్ బి కాలనీలో అభివృద్ధి పనులకు భూమి పూజ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి

మౌలాలి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో సుమారు కోటి 35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు. ఆయా కాలనీల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే, కార్పొరేటర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజీవ్ పార్క్ లో 30 లక్షల వ్యయంతో ఓపెన్ జిమ్ పార్క్ అభివృద్ధి పనులను,వేంకటేశ్వర నగర్ కాలనీలో 15 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, మంగాపురంలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, బీ కె నగర్ లో 45 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, ఓల్డ్ మీర్పేట్ లో 25 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసినట్లు కార్పొరేటర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీ.ఈ. రూప, ఏఈ. స్రవంతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సంక్షేమ సంఘ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, ఉల్లెమ్ బాలరాజు కాళిదాస్ సత్యనారాయణ, కృష్ణారావు, ప్రసాద్, అశోక్ రెడ్డి, రాకేష్, రాజు, వేణు, శీను, హరినాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, రామకృష్ణ, వీరభద్ర రావు, పూస రమేష్, చక్రవర్తి, శ్రీపతి, శ్రీనివాస్ గౌడ్, సంతోష్, అంజయ్య, చారి, బాలయ్య, నిసార్ అహ్మద్ గోరి దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి గుంతలు పూడుస్తారా.. నన్నే పూడ్చమంటారా

- వినాయక ఉత్సవ సమీక్షా సమావేశానికి సమయానికి రాని అధికారులపై ఆగ్రహం
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. శనివారం ఉప్పల్ మునిపల్ కార్యాలయంలో ఉప్పల్ సర్కిల్ డీసీ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన వినాయక చవితి, నిమజ్జన ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమయానికి సమీక్ష సమావేశానికి రాని అధికారులపై ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. ఆర్ అండ్ బి ఎస్ ఈ ధర్మా రెడ్డి కి ఫోన్ చేసి వెంటనే రోడ్డు గుంతలు పూడ్చాలని, లేని పక్షంలో తానే నా స్వంత నిధులతో గుంతలు పూడుస్తానని సమావేశంలో ప్రకటించారు. వినాయక చవితి వేడుకలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరు సంతోషంగా జరుగుకోవాలని అన్ని శాఖల అధికారులు అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాణి రెడ్డి, మల్కాజ్ గిరి ఏసిపి చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి ,ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మి మాధవి, ఈ. ఈ.ఎల్ నాగేందర్ నాయక్ , ఏ ఎమ్ హెచ్ ఓ డాక్టర్ మైత్రేయి, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత రామంతపూర్ కార్పొరేటర్ శ్రీవాణి, భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4న.. కోదండరాంకు పౌర సన్మానం

నాంపల్లి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఇటీవల నూతనంగా శాసనమండలి సభ్యుడిగా ఎన్నికైన ప్రొఫెసర్ కోదండరాంకు ఆత్మీయ పౌరసర సన్మానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ బదురుద్దీన్ తెలిపారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన టి జే ఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆత్మీయ పౌర సన్మాన సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బద్రుద్దీన్ మాట్లాడుతూ కోదండ రాముకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల తెలంగాణ ప్రజానీకం సంతోషంగా ఉన్నారని తెలిపారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం, ప్రజల పక్షాన గొంతెత్తడానికి కోదండరామ్ కి మరో అవకాశం దొరికిందని అన్నారు. మీడియా ఇంచార్జ్ బైరి రమేష్ మాట్లాడుతూ మిలియన్ మార్చ్ స్ఫూర్తిగా ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దగ్గరనుంచి కోదండ రాముకు పౌర సమాజం ఘనంగా స్వాగతం పలకనున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్, రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, కొత్త రవి, హనుమంత్ రెడ్డి పుష్పలత, నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ నగర నాయకులు రవికాంత్ మానేపల్లి లక్ష్మణ్ మెరుగు శ్రీనివాస్ యాదవ్,ఎస్ సురేష్ జైపాల్ రెడ్డి, కాకునూరి సుధాకర్, హనుమంతు గౌడ్, ఎల్లయ్య, వీరన్న, సుధాకర్, ఆఫ్జల్, భూషణ్, శ్రవణ్ కుమార్, కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల జాగ్రత్తలపై సమీక్ష

అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు

మధిర, ఆగస్టు 31 (నిఘా న్యూస్): గణేష్ మండపాల ఏర్పాటుకు తగిన జాగ్రత్తలు తప్పకుండా తీసుకునేలా నిర్వహుకులు సూచించాలని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. శనివారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ ఎస్ హెచ్ వో,సెక్టార్ ఇంచార్జులతో మాట్లాడారు. రానున్న గణేష్ చతుర్థి పండుగ పురస్కారించుకొని గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన, గణేష్ విగ్రహాల అనుమతి కోసం ఆన్‌లైన్ దరఖాస్తు మొదలైన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు, శాంతి కమిటీ సహకార సమావేశాన్ని ముందుగానే నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గణేష్ విగ్రహం ప్రతిష్టాపన తప్పనిసరిగా సంబంధిత వివరాలు సెక్టార్ ఇంచార్జ్ లందరూ తప్పనిసరిగా తమ సెక్టార్‌లను సందర్శించి పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్ పోలీసు పోర్టల్ అందుబాటులో వున్న నేపథ్యంలో గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన కోసం అనుమతి కోసం ప్రజలు ఆన్‌లైన్ ఫారమ్‌లను పూరించడం ప్రారంభించిన సందర్భంగా ప్రతిరోజూ ఎన్ని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దరఖాస్తులు వచ్చాయో ధృవీకరించాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన ప్రదేశాలు, రోడ్డు మార్గాలను సందర్శించి సంబంధిత అధికారుల సమన్వయంతో అవసరమైన అన్ని మరమ్మతు పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రోడ్లకు అడ్డంగా వేలాడుతున్న వైర్లు తొలగించడం, కొమ్మలను కత్తిరించే సమయంలో సంబంధిత అధికారులకు సహకారం అందించాలని అన్నారు. అధికారులందరిని సమన్వయం చేసుకుంటూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బంది ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పెర్కొన్నారు.

లైంగిక వేధింపులు యాంటీ డ్రగ్స్ పై అవగాహన

ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై గణేష్

ముస్తాబాద్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవం(ఫ్రెషర్స్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై గణేష్ ముఖ్యఅతిథిగా హాజరై పోక్సో చట్టం,యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కి అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఎవరైనా మానసికంగా గాని, లైంగికంగా గాని వేధించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదిగి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తదుపరి కళాశాల ప్రిన్సిపల్ ముదురుకోల రాజు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో మొత్తం 700 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అత్యుత్తమ ప్రతిభతో విద్యను అభ్యసించి,ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్యం వైపు ప్రయాణం చేసి కళాశాలకు మంచి ఫలితాలను తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అందుకు మా వంతుగా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నందిని మాట్లాడుతూ కళాశాల మొత్తం పండగ వాతావరణంతో ఉందని విద్యార్థులందరూ కష్టపడి చదివి ఉన్నతమైన స్థానంలో ఉండాలని, కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. కష్టపడుతూ కాకుండా ఇష్టపడుతూ క్రమశిక్షణ పట్టుదలతో చదవాలని అప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న నామాపూర్ వాస్తవ్యులు రాజిరెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ముస్తాబాద్ మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, నామాపూర్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ పేదవారిని సైతం కోటీశ్వరునిగా చేసే శక్తి ఒక చదువుకే ఉన్నదని అలాంటి చదువు నిర్లక్ష్యం చేయకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు తమ సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. హాజరైన అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు దేవిక ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ షెరీన్, త్రివేణి శైలజ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు ట్రిపుల్ ఐటిపై చర్యలకు డిమాండ్

జై భారత్ పార్టీ టెక్కలి ఇంచార్జీ పరమేశ్వరరావు

శ్రీకాకుళం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఫుడ్ పాయిజన్‌తో 1300 మంది విద్యార్థులకు పైగా అస్వస్థతకు గురై విద్యార్థులు నానా అవస్థలు గత కొన్ని రోజులుగా పడుతుండుతున్నారు. దీనిపై టెక్కలి నియోజక వర్గం జై భారత్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర రావు తీవ్రంగా స్పందించారు. శ్రీకాకుళం జిల్లా విద్యార్థుల ద్వారా తెలుసుకున్నకా ప్రభుత్వానికి పిర్యాదు చేయగా మంత్రి నారా లోకేష్ పెద్ద మనసుతో స్పందిచారని తెలిపారు. మంత్రికి పరమేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపే లోపే మరో దుశ్చర్యకు కాలేజీ యాజమాన్యం తెర లేపింది. మంత్రి నారా లోకేశ్ పిలుపు మేరకు, మంత్రి కొలుసు పార్థసారథి కాలేజీ సందర్శనకు వెల్లగా తమ సమస్యలు చెప్పేందుకు ముందుకు వచ్చిన తమను హాస్టల్లో ఉంచి కళాశాల సిబ్బంది తాళం వేశారని విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కాలేజీ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని మరో సారి ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని పరమేశ్వరరావు కోరారు.

ఇల్లందులో ఉచిత వైద్య శిబిరం

ఇల్లందు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆధ్వర్యంలో సంజీవయ్య నగర్ ఏరియా నందు జిల్లా ఆయుష్ పోగ్రామ్ మేనేజర్ డాక్టర్ పి.మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్.పి.జ్యోతి వృద్దులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి.రజిత జి.రాధిక విజయ్ కుమార్ ఎం.స్వరూప సింధు ఎండి నజీమా ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసులను సత్కరించిన రాచకొండ సిపి

మల్కాజిగిరి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ పదవీ విరమణ చేసిన జగన్ మోహన్ రెడ్డి సబ్ ఇన్స్పెక్టర్, ఉప్పల్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ శంబయ్య, హ్యూమన్ ట్రాఫికింగ్ సబ్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య, అసిస్టెంట్ సబ్ ఇనస్పెక్టర్, బొమ్మల రామారం పోలీస్ స్టేషన్, మీరా మోహియుద్దీన్, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ ఆంజనేయులు, ఆర్మ్డ్ హెడ్ కానిస్టేబుల్ భువనగిరిని సీపీ సుధీర్ బాబు రాచకొండ కార్యాలయంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసు శాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో సేవలు అందించినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, మురళీధర్, డీసీపీ ఎస్ఓటి, శ్రీధర్ రెడ్డి ఎసిపి స్పెషల్ బ్రాంచ్, సుగుణ చీఫ్ అకౌంట్స్ అధికారి, పుష్పరాజ్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కార్యదర్శి జి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదింటి బిడ్డలకు ప్రభుత్వ కానుక కళ్యాణ లక్ష్మి

కాప్రా, ఆగస్టు 31 (నిఘా న్యూస్): కాప్రా సర్కిల్ పరిధి లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద మంజూరు అయిన కుటుంబాలకు చెక్కులు పంపిణీ చేశారు. శనివారం మండల ఎంఆర్ఓ సుచరిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని లబ్ది దారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదింటీ ఆడపిల్ల వివాహానికి కల్యాణ లక్ష్మి, షాది మూభరక్ పథకం ఎంతో మేలు చేకూరుతుందని అని ఆయన అన్నారు. అలాగే చెక్కుల విషయములో లేట్ అవ్వకుండా తొందరగా వచ్చేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వర్షం వస్తున్నా ఆగని పెన్షన్ల పంపిణీ

పామర్రు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): తుఫాన్ కుంభవృష్టి సైతం లెక్క చేయకుండా ఇచ్చిన మాటకు కట్టుబడి ఒకటవ తేదీ ఆదివారం వచ్చినందువలన 31వ తారీకున ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయమని శనివారం పామర్రు టౌన్ లో పలుచోట్ల పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పామర్రు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ వారితోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం

కరీంనగర్ రూరల్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): కరీంనగర్ రూరల్ మండలం దుర్నేడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి పదవీకాలం పూర్తికాగా శనివారం ఎంపీడీవో సంజీవ రావు ఆధ్వర్యంలో కార్యదర్శి సంజీవరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ కాలంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, సింగిల్ విండో చైర్మన్ తోట తిరుపతి, వార్డు సభ్యులు, వివిధ పంచాయతీల కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేగుంట ఎస్ఐగా చైతన్య

చేగుంట, ఆగస్టు 31 (నిఘా న్యూస్): చేగుంట మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య కుమార్ రెడ్డిని పోతాన్ పల్లి మాజీ సర్పంచ్ కారింగుల సంతోషా సిద్దిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు శనివారం కలిసి శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఎస్సై చైతన్య కుమార్ రెడ్డితో పోతాన్ పల్లి బిఆర్ఎస్ నాయకులు గ్రామానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ సొసైటీ డైరెక్టర్ గూళ్ళ సిద్ధిరాములు, పోతాన్ పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దొంతి స్వామి, బిఆర్ఎస్ నాయకులు కారింగుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కు రాజ్యాంగ పుస్తకం అందజేత

రామడుగు, ఆగస్ట్ 31 (నిఘా న్యూస్): రామడుగు మండలానికి నూతనంగా విచ్చేసిన మండల మేజిస్ట్రేట్, తహసిల్దార్ వెంకటలక్ష్మిని, గల్ఫ్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి భారత రాజ్యాంగ పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జేఏసీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిలుముల రమేష్, ఎంఎస్ పి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తూరు రాజయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షులు జెట్టిపల్లి అనిల్ కుమార్, బడుగు అనిల్, మిర్యాల సంజయ్, టేకు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వో కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ పై ఎంపిడిఓ లతో సమీక్ష

కోరుకొండ, ఆగస్టు 31 (నిఘా న్యూస్): రాజానగరం తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను, ఆన్లైన్ లో నమోదు చేసిన వాటి వివరాలను అడగడం జరిగింది. మండల పరిధిలో మ్యుటేషన్ కు చెందినా ఫైల్స్, వాటి నిర్వహణా తీరును కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత మ్యుటేషన్ కు చెందిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కంట్రోల్ రూంలను 24X7 అందుబాటులో ఉండే విధంగా విధులను కేటాయించాలని, ఆ మేరకు కేటాయించిన సంబంధిత రికార్డులను పరిశీలించారు. పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం ఎంపిడిఓ లతో పెన్షన్ల పంపిణీ ప్రగతిపై సమీక్ష నిర్వహించారు.

ఇర్రిపాక గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు జ్యోతుల నాగబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆయన సతీమణి జ్యోతుల మణి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, వేములకొండ జోగారావు, బో దిరెడ్ల సుబ్బారావు, మండపాక అప్పన్న దొర, తాళ్లూరు సర్పంచ్ శిలా మంతుల వీరబాబు, మాజీ సర్పంచ్ పి వెంకటేశ్వరరావు, కోనేటి వెంకటేశ్వరరావు, అడపా నానాజీ, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

-గోకవరం ఆగస్టు 31 (నిఘా న్యూస్):

మూలపేట పోర్టును పూర్తి చేస్తాం

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ
- మూలపేట నుంచి విశాఖ వరకూ 6 లైన్లు రోడ్డు నిర్మాణం
- ఇండస్ట్రియల్ కారిడార్, విమానాశ్రయం ఏర్పాటు
- రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు

శ్రీకాకుళం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): దీంతో శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం రావివలస గ్రామంలో మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు శనివారం పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.తొలుత రావివలస గ్రామంలో నిర్మించిన సచివాలయం, రైతు సేవా కేంద్రం,విలేజ్ హెల్త్ క్లినిక్ నూతన భవనాలను ప్రారంభించారు.ఆ తరువాత పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు మాట్లాడుతూ పోర్టు నిర్మాణ పనులు శర వేగంగా పూర్తి చేస్తామని,మినీ విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని,తీర ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని, మూలపేట నుంచి విశాఖపట్నం వరకూ ఆరు లైన్లు రోడ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మూడు వేల పెన్షన్ నాలుగు వేలకు పెంచి అర్హులకు అందిస్తున్నామని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఉదయం పది గంటలకు 95 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేశామన్నారు. వాలంటీర్లు లేకుంటే పెన్షన్లు పంపిణీ సాధ్యపడదన్నారు.వాలంటీర్ కంటే రెండు గంటల ముందే పెన్షన్ సొమ్ము లబ్దిదారులకు అందిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీఓ సుదర్శన్ మాజీ జెడ్.పి.టి.సి.ఎల్.ఎల్.నాయుడు, టిడిపి మండల అధ్యక్షులు భాగాది శేషగిరి రావు,జగదీశ్వర రావు, మామిడి రాము తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ లో 29 మంది.. పోలీస్ సిబ్బంది పదవి విరమణ

సిబ్బందిని సన్మానించి వీడ్కోలు పలికిన జాయింట్ సిపి

హైదరాబాద్, ఆగస్ట్ 31 (నిఘా న్యూస్): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం పదవి విరమణ పొందిన పోలీస్ అధికారులు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. బంజారా హిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీసు, (అడ్మిన్) గజరావు భూపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జాయింట్ సిపి మాట్లాడుతూ మాట్లాడుతూ అందరికి పదవి విరమణ శుభాకాంక్షలు అని తెలిపారు. రిటైర్‌మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. రిటైర్‌మెంట్ అనంతరం భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం మీ కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాన ని తెలిపారు. మీరు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని, ఇక ముందు మీకు ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ఛీఫ్ ఆకౌంట్స్ ఆఫీసర్, శ్రీదేవి ఎడిఓ, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు యన్.శంకర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పారిశుధ్య కార్మికుడి మృతి

- విధి నిర్వహణలో చనిపోయిన కార్మికుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి
- యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల గణపతి రెడ్డి

వలిగొండ, ఆగస్టు 31 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో సుమారు 35 సంవత్సరాలుగా పనిచేస్తున్న గ్రామ పంచాయతీ వాటర్ మెన్ పల్లెర్ల మారయ్య శనివారం ఉదయం రెండు గంటలకు గుండెపోటుతో మరణించడం జరిగింది ప్రభుత్వం వెంటనే ఈ కుటుంబాన్ని ఆదుకొని ఇన్సూరెన్స్ ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రస్తుతం తాజా మాజీ సర్పంచ్, అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా కార్మికులందరికీ 21 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని ప్రతి కార్మికునికి ఈఎస్ఐ పిఎఫ్ ఇన్సూరెన్స్ మంజూరు చేయాలని చనిపోయిన కార్మికులకు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు అదే రోజు ఇవ్వాలని కోరారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి ఉద్యోగస్తునికి పిఆర్సి వచ్చింది. రెండవ పిఆర్సి కూడా రావడానికి అవకాశం ఉంది. కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు ఎలాంటి పిఆర్సి వర్తించలేదు. కావున ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని, జేఆర్వోలుగా నియమిస్తానన్న ప్రభుత్వం అందులో గ్రామ పంచాయతీలో చదువుకున్న కార్మికులందరికీ అర్హత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ జిల్లా అధ్యక్షులు బందెల భిక్షం జిల్లా నాయకులు మధు లలిత రాములు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో కంట్రోల్ రూమ్

భారీ వర్షాల నేపథ్యంలో మేయర్ అమర్ సింగ్ సమీక్ష

మేడిపల్లి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ సూచించారు. శనివారం ఉదయం నుండి నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, మాన్సూన్ టీం సభ్యులతో అత్యవసరంగా సమావేశమై నగరంలో నీరు నిలిచే వాటర్ లాగింగ్ పాయింట్లపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, వర్షపు నీరు నిల్వకుండా వేగంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు మ్యాన్‌హెూళ్ల మూతలు తెరిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అధికారులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాలు మరి కొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మేయర్ అమర్ సింగ్ కోరారు. అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. విద్యుత్తు స్తంభాలను ముట్టుకోవద్దని, నీరు నిలిచిన ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించవద్దని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వర్షాలతో ఇబ్బంది పడుతున్నవారు (91549 99303) నెంబర్ ను సంప్రదించాలని కోరారు. అత్యవసర సమావేశంలో మున్సిపల్ కమిషనర్ త్రీలేశ్వర్ రావు, డిఈ సాయినాథ్, మేనేజర్ సుదర్శన్, ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మాన్సూన్ సభ్యులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలి

తుఫాన్ మున్సిపల్ చైర్మన్ జ్యోతి

తూప్రాన్ ఆగస్టు 31 (నిఘా న్యూస్): తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో గత బిఆర్ఎస్ పాలకులు చేసిన అసత్య ప్రచారలకు మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ మాట్లాడుతూ భువన్ సర్వే ద్వారా పెరిగిన పన్నులు కేవలం 2021 బిఆర్ఎస్ ప్రభుత్వం భువన్ సర్వే నిర్వహించి ఇంటి పన్నులను అడ్డగోలుగా పెంచారని పెరిగిన ఇంటి పన్నులకు కర్త కర్మ క్రియ గత పాలకులకే వర్తిస్తుందని పేర్కొంటూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడ్డ నూతన పాలకవర్గం పెరిగిన పన్నులను తగ్గించాలని ఎప్పటినుండో ప్రయత్నం చేస్తుందని ఇలాంటి అసత్య ప్రచారలను ప్రచారం చేస్తూ ప్రస్తుత పాలక వర్గంపై బురదజల్లే ప్రయత్నం చేయడం బాధాకరం దీనికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, ప్రజాబలాన్ని చూసి ఓర్వలేక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని. మేము ముమ్మాటికీ ప్రజల పక్షాన ఉంటామని దానికి నిదర్శనంగా 2024 గాను జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో పన్నులను తగ్గించాలని పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. మున్సిపల్ ప్రజలకు ఏవైనా సందేహాలున్నచో ఇంటి కొలతలలో ఏదైనా హెచ్చుతగ్గులు ఉన్నట్లయితే మున్సిపల్ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్ ని ఏర్పాటు చేశామన్నారు. కౌంటర్ ద్వారా ప్రజలు తమ తమ సమస్యలను లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇచ్చినచో వాటిని సరి చేస్తామని హామీ ఇచ్చారు. మాది ముమ్మాటికి ప్రజా శ్రేయస్సు కోరే ప్రజల పక్షాన నిలిచే ప్రభుత్వమని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి వెల్లడించారు.

అంబర్ పేట బతుకమ్మ కుంట, శివం రోడ్ లో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగిస్తున్న జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ ఎన్ ఫోర్స్ మెంట్ సిబ్బంది.

-అంబర్ పేట, ఆగస్ట్ 31 (నిఘా న్యూస్):

సెప్టెంబరు 2న... వైఎస్ఆర్ 15వ వర్ధంతి

శ్రీకాకుళం, ఆగస్టు 31(నిఘా న్యూస్): దివంగత ముఖ్యమంత్రి, మహానేత, స్వర్గీయ డా.వైయస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా సెప్టెంబర్ 2వ తేదీన టెక్కలి వైఎస్ఆర్ జంక్షన్ వద్ద గల రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించే కార్యక్రమం జయప్రదం చేయాలని వైఎస్ఆర్సీపీ టెక్కలి ఇంచార్జీ పేరాడ తిలక్ కోరారు. అనంతరం టెక్కలి లోని జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపీ నాయకులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కావున నియోజకవర్గంలోని ఎంపీపీలు, జడ్పిటిసి సభ్యులు, మాజీ పీఏసిఎస్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు కార్యకర్తలు అభిమానులు హాజరు కావలిసిందిగా ఆయన కోరారు.

ఐటిడిఏ పివోతో జమాల్ ఖాన్ భేటీ

చింతూరు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్, పిఓ అపూర్వ భారత్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిసీనారు. ఏజెన్సీ మన్యం ప్రాంతంలో అభివృద్ధికి బాటలు వేయాలని విద్య వైద్యంతో పాటుగా అన్ని రకాల రంగాల్లో ఏజెన్సీ వాసులు ముందుండేలా చూడాలని ఆయుర్వేదం పట్ల ప్రజలకు అవగాహన కల్పించే అవకాశం ప్రభుత్వ సహకారం కావాలని కోరారు. ఆదివాసీల అభివృద్ధి ఐటిడిఏ ధ్యేయమని, అందుకు తన వంతు సహకారం ఉంటుందని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా తెలిపారు.

అధికారులను సన్మానించిన కాంగ్రెస్

రామడుగు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): రామడుగు మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన మండల, గ్రామాల అధికారులను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం శాలువాలతో సత్కరించారు. వారు సన్మానించిన వారిలో ఇటీవల బదిలీపై వచ్చిన తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏఈవో అజ్మత్, పంచాయతీరాజ్ ఏఈఓ సుమన్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్, తాజా మాజీ ఎంపీపీ జవాజి హరీష్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్, నాయకులు కట్ల శంకర్, పూరెల్ల గోపాల్, రత్నాకర్, శనిగరపు స్వామి, తడగొండ హనుమంతు, కర్ణ శీను, నూనె సత్యం, భరత్, ముంజాల రాములు, మానుపాటి వెంకటేష్, ఎడవల్లి అంజయ్య, మేకల స్వామి, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ఓటర్ల సవరణ పై బీఎల్ఎలకు శిక్షణ

అంబర్ పేట, ఆగస్ట్ 31 (నిఘా న్యూస్): అంబర్ పేట శాసనసభ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమంపై బీఎల్ఎలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం అంబర్ పేట చే నంబర్ మహారాణా ప్రతాప్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గంలోని 236 పోలింగ్ బూత్ లకు చెందిన బీఎల్ఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మారుతీదివాకర్ మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి బీఎల్ఎలు తమ పరిధిలోని బూత్ లో ఇంటింటికి వెళ్లి ప్రత్యేక యాప్ లో ఓటర్ల వివరాలను పరిశీలించాలన్నారు. యాప్ లోనే కొత్త ఓటర్లను నమోదు చేయడం, చనిపోయిన వారు, అడ్రస్ లో పూర్తిగా లేనివారి పేర్లను తొలగించడం, చిరునామా మార్పు తదితర అంశాలను బీఎల్ ఓలు ఇంటింటికి వెళ్లి పరిశీలించి యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. పకడ్బందీగా దీన్ని నిర్వహించాలని బీఎల్ఎలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓలు సుమిత్ర, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

జోరు వానలోనూ పింఛన్లు అందజేత

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి

అనపర్తి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెంలో గ్రామం జోరు వానలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు పెన్షన్ నాలుగు వేలు, దివ్యా%శీ%గులకు ఆరు వేలు, ఇతర పింఛన్లు ఇంటింటికి వెళ్ళి పింఛన్ల దారులకు అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు గత ప్రభుత్వం కన్నా మిన్నగా పెంచి ఇస్తున్నామని రేపు ఒకటో తారీకు ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండలం, కొమరిపాలెం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుఫాను ప్రభావిత ప్రాంతాలపై ఎమ్మార్వో సమీక్ష

అనపర్తి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రెవిన్యూ అధికారులు అప్రమతమై, ఆస్తి ప్రాణనష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. శనివారం అర్ధరాత్రి తర్వాత తుఫాను తీరాన దాటే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ డీవీఎస్ అనిల్ కుమార్ మండలంలో పలు గ్రామాల్లో పర్యటించారు. కాలువలు చెరువులు ఉధృత పరిస్థితిని పరిశీలించారు. తుఫాన్ తీరాన్ని దాటే సమయంలో గాలులు తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించడంతో శిథిలతకు చేరిన పురాతన ఇళ్లలో వారిని సురక్షిత భవనాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని గ్రామ స్థాయి అధికారులకు తాసిల్దార్ అనిల్ కుమార్ సూచనలు చేశారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మండల, గ్రామస్థాయి అధికారులకు తుఫాను ప్రభావిత ప్రాంతాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తాసిల్దార్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని తాసిల్దార్ అనిల్ కుమార్ కోరారు.

దేవిచౌక్ అమ్మవారికి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం

గోకవరం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): గోకవరం దేవిచౌక్ శ్రీ కనక దుర్గ అమ్మవారికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు సంకల్పించిన నవరత్న ఖచిత స్వర్ణ కిరీటం శరవేగంగా రూపుదిద్దు కుంటుందని, రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి స్వర్ణ కిరీటంకి దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని, భక్తులు ఏడు లక్షల రూపాయల వరకు విరాళాలు ఇవ్వడం జరిగిందని, తాను 13 లక్షలు రూపాయలు సమకూర్చి, స్వర్ణ కిరీటాన్ని తయారు చేస్తున్నామన్నారు. త్వరలోనే స్వర్ణ కిరీటం పూర్తవుతుందని, గోకవరం గ్రామంలో ఘనంగా మహోత్సవాలు నిర్వహించి, మండలంలోని ప్రతి గ్రామానికి అమ్మవారి స్వర్ణ కిరీటాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తులకు దర్శనం అనంతరం దసరా ఉత్సవాల రోజుల్లో దేవి చౌక్ శ్రీ కనకదుర్గ అమ్మవారికి అలంకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ పాల్గొన్నారు.

వినాయక మండప నిర్వాహకులతో సమావేశం

వర్ధన్నపేట ఏసిపి నర్సయ్య

పాలకుర్తి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): పాలకుర్తి మండలంలో వినాయక కమిటీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శనివారం కమిటీ నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ఉత్సవ కమిటీ సభ్యులకు తగు సూచనలు చేసిన వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య. అనంతరం వారు మాట్లాడుతూ మండపం పర్మిషన్ ఆన్ లైన్లో తప్పనిసరిగా తీసుకోవాలని, డీజేలను ఉపయోగించకూడదని, వినాయక చవితిని ప్రశాంతంగా జరుపు కోవాలన్నారు. ఈ సమావేశంలో పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు సాయి ప్రసన్న కుమార్, సృజన్ కుమార్, లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కారుడిని సన్మానించిన ఎమ్మెల్యే

వరంగల్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు, 23 వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు కర్ణాకంటి కుమార్ ఇటీవల ఆనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందగా ఈ రోజు వారి నివాసానికి వెళ్లి అతడిని పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటాను అధైర్య పడకుండా వుండండని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. అదే విధంగా శనివారం కర్ణాకంటి కుమార్ జన్మదిన సందర్భంగా అతడికి శాలువా కప్పి కుమార్ కు నరేందర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.

పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

వసతుల కల్పనపై అధికారులకు ఆదేశాలు

శామీర్ పేట, ఆగస్టు 31 (నిఘా న్యూస్): శామీర్ పేట్ లోని అమీనా ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర స్కూల్ లో మౌళిక వసతులను కల్పించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. శనివారం శామీర్ పేట్ లోని మహాత్మాగాంధీ జ్యోతిబా పూలే, బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను కలెక్టర్ తనిఖీ చేసారు. స్కూలులో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని స్కూలు నిర్వహాకులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ అవసరమైన లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, టాయిలెట్ల కు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని, భోజన శాలకు వెళ్లే దారిని మొరంతో నింపాలని నిర్వాహకులకు కలెక్టరు సూచించారు. వీటికి అయ్యే ఖర్చులను యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో 4,5 నెలల్లో కొంచెం కొంచెంగా మినహాయించాలని నిర్వాహకులకు తెలిపారు. స్కూలులోని వంట శాలను, స్టోరు రూంను కలియ తిరిగి పరిశీలించారు. స్టోర్ రూంలోని వంట సామాగ్రిని పరిశీలించి తడి లేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని కలెక్టరు స్టోర్ ఇంఛార్జిని ఆదేశించారు. తరగతి గదులను కలెక్టరు పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. రెసిడెన్షియల్ స్కూలుకు వెళ్లే రహాదారి చాలా గుంతలతో ఉన్నదని, దానికి కావలసిన మరమ్మత్తులను చేపట్టాలని ఎంపిడిఓను కలెక్టర్ ఆదేశించారు. ముందుగా విద్యార్థులు కలెక్టరుకు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ పర్యటనలో ఎంపిడిఓ మమతా బాయి,రెసిడెన్షియల్ స్కూలు నిర్వహాకులు టీచర్లు విద్యార్థులు ఉన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి

తాండూరు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): చదువులలో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి, బషీరాబాద్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి షరీఫ్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులతో రెండు రోజులపాటు పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయ్ ఫుల్ లెర్నింగ్ శిక్షణను పొందిన ఉపాధ్యాయులు శేషగిరి, చంద్రశేఖర్ రెడ్డి, రవికిరణ్ ఉపాధ్యాయులకు వివిధ విద్య అంశాలపై అవగాహన కల్పించారు. మండల విద్యాధికారి సుధాకర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి షరీఫ్ మాట్లాడుతూ గత ఆరు రోజుల క్రితం ప్రాథమిక పాఠశాలలలో ప్రారంభ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రారంభ పరీక్షలో పాల్గొన్న విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, వారికి అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని సూచించారు. విద్యార్థులు చదవడం, రాయడం, లెక్కలు చేయడంలో నైపుణ్యత సాధించే విధంగా కృషి చేయాలన్నారు. చదువుతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణను అనుసరించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండి క్రమశిక్షణను అలవర్చుకుంటే, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు క్రమశిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు విద్యలో ప్రావీణ్యం సాధించడమే ఉపాధ్యాయుల లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదుపై సమీక్ష

వలిగొండ, ఆగస్టు 31 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలోమండల పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకుల, సన్నాక సమావేశం నిర్వహించారు. అలాగే సెప్టెంబర్ 4వ తారీఖు జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మన వలిగొండ మండలంలో నిర్వహించడం కోసం, వివిధ అంశాల వారిగా బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్, బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాద రెడ్డి, సభ్యత్వ జిల్లా ప్రముఖు రాచకొండ కృష్ణ, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కందుల తానేష్, మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి మండల సభ్యత్వ ప్రముఖులు, రేగురి అమరేందర్, మందుల లక్ష్మి, కీర్తి వెంకటేశం, మండల ఉపాధ్యక్షులు దయ్యాల వెంకటేశం, మండల కార్యదర్శులు, ఎదురుగట్ల వెంకటేశం మందుల నాగరాజు బైరు మల్లేశం యువ మోర్చా అధ్యక్షులు మందడి రంజిత్ రెడ్డి ఓబిసి మోర్చా మండలాధ్యక్షుడు ఎలిమినేటి వెంకటేశం యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆమనగంటి శివ, ఎల్లంకి మురళి జంగయ్య రేగు శ్రీధర్ సీనియర్ కార్యకర్తలు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

తెలుగు విశ్వ విద్యాలయానికి.. పాల్కురికి సోమనాథుడి పేరు పెట్టాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

సోమాజిగూడ, ఆగస్టు 31 (నిఘా న్యూస్): పాలకుర్తి తెలుగు విశ్వవిద్యాలయానికి ఆదికవి పాల్కురికి సోమనాథుడు పేరు పెట్టాలని పలువురు వక్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమనాథ కళా పీఠం పాలకుర్తి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ కన్వీనర్ గా డా.రాపోలు సత్యనారాయణ, కో ఆర్డినేటర్ గా డా.వివి రావు వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా ప్రో.పిల్లలమర్రి రాములు, ప్రో.ఐ.తిరుమలి, డా.సంగనభట్ల నర్సయ్య వక్తలుగా ప్రసంగించారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచిన పాల్కుర్కి సోమనాథుడి పేరు తెలుగు విశ్వ విద్యాలయానికి పెట్టడం సమంజసంగా, గౌరవంగా ఉంటుందని తెలిపారు. సోమనాథుడు జానపద విజ్ఞాన సర్వస్వమని అనేక ప్రక్రియలకు ఆద్యుడని గుర్తు చేశారు. సోమనాథుడు పలు భాషల్లో రచనలు చేసినప్పటికీ, తెలుగు దేశీయతకు ప్రాధాన్యత ఇచ్చారని, బసవపురాణం, వృషదీప శతకం లాంటి రచనలు చేశారని 11వ శతాబ్దం నాటి పరిస్థితులను ప్రజల జీవన చిత్రాన్ని వివరించారని పలువురు వక్తలు వెల్లడించారు. సోమనాథుడు సమానత్వాన్ని ప్రబోధించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆదికవిగా పాల్కుర్కి సోమనాథుడిని గుర్తించాలని డిమాండ్ వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సోమనాథుడి పేరు పెట్టడం ద్వారా తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మ గౌరవాన్ని గౌరవించినట్లు ఉంటుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో మంచి నిర్ణయం తీసుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, ముషం దామోదర్ రావు, డా.ఆవపాటి జగదీష్, కల్వ మల్లికార్జునప్ప, డా.ద్యావనపల్లి సత్యనారాయణ, డా.ఆరూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జలమయమైన మధిర..

పునరావస కేంద్రాలకు బాధితుల తరలింపు

మధిర, ఆగస్టు 31 (నిఘా న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఎఫెక్ట్‌తో రాష్ట్రంలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం కురిసిన భారీ వర్షానికి ఖమ్మం జిల్లాలో మధిర లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీరు చేరడంతో వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నుండి వర్షం కంటిన్యూగా కురవడంతో వరద తాకిడి ఎక్కువయింది. నీరు ఇళ్లలోకి చేరుకుంటుంది. ఇళ్లలో ఉన్న వారు బయటకు వచ్చేందుకు వీలు లేకుండా పోయింది.ఇప్పటికే మధిర ప్రాంతంలోని మదుపల్లి అల్లినగరం, రాయపట్నం, దెందుకూరు రోడ్లపైకి వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి, మధిర పట్టణంలో వైఎస్ఆర్ సెంటర్, ఆర్.వి కాంప్లెక్స్, అంబారుపేట, ఆత్కూర్, హనుమాన్ కాలనీ, ముస్లిం కాలనీ,బస్టాండ్ ఏరియా, శివాలయం రోడ్లన్నీ జలమయమయ్యాయి. మధిర తహశిల్దార్ రాంబాబు, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు, టౌన్ ఎస్ఐ సంధ్య, మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తమై లోతట్టు ప్రాంతాల్ని పరిశీలిస్తున్నారు. నీట మునిగిన కాలనీలా ప్రజల్ని పోలీసులు మధిర వంద పడకల ఆసుపత్రిలో పునరా వాసం ఏర్పాటు చేసి కాలనీల ప్రజల్ని అక్కడికి తరలించారు.

సంఘ కాపరి తుఫాన్లు' వర్షాలు పరిస్థితులు వలన ఎవరికి ఏ నష్టం కలగకుండా ఉండాలని సమిష్టిగా సంపూర్ణ జ్ఞాన ప్రార్థన జరిగిందని గురు మండల అధ్యక్షుడు కృపా విల్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ బిడ్డలు పాల్గొన్నారు.

-కోరుకొండ, ఆగస్టు 31 (నిఘా న్యూస్):

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

నాగారం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): నాగారం పురపాలక సంఘ పరిధిలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డిలు హాజరై కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు -74, షాది ముబారక్ చెక్కులు 6 పంపిణీ చేశారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు ప్రభుత్వ పరంగా అందించే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు నిరుపేదలకు ఎంతోఅండగా నిలుస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి.రాజేంద్ర కుమార్, కీసర తహశీల్దారు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఆరోగ్య మిత్రల నిరసన

సిద్దిపేట, ఆగస్టు 31 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు క్యాడర్ మార్పు, జీతాలు పెంపు ప్రధాన డిమాండ్లతో 11 రోజులుగా రోగులకు ఇబ్బంది కలగ కూడదని మానవత దృక్పథంతో విధులు నిర్వహిస్తూనే నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాం, ఐనా కూడ ప్రభుత్వం తమపట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, ఆరోగ్యా మిత్ర వెంకటరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సిద్దిపేటలోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి ప్రత్రం ఇస్తూ నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్య పరిష్కారించని యెడల నిరవధిక సమ్మెకు వెనకాడకుండా సమయాత్తం అవుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యా మిత్రాలు వెంకటరెడ్డి, కోటి, బాలు రవీందర్ రెడ్డి, కాకి రాజు అంజిరెడ్డి రాజు రాజయ్య, లక్ష్మి రజిత పాల్గొన్నారు.

శివుడికి పంచామృత అభిషేకం

సిద్దిపేట, ఆగస్టు 31 (నిఘా న్యూస్): చివరి శ్రావణ మాసం పురస్కరించుకొని శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కుకునూర్ పల్లి మండల కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్య సాయి భజన మండలిలో శివుడికి పంచామృత అభిషేకం నువ్వుల నూనెతో అభిషేకం, పుష్పార్చన, అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి భజన మండలి భక్తులు, భగవత్ బంధువులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

ధ్యానంపై పిరమిడ్ మందిరంలో అవగాహన

చంద్రగిరి, ఆగస్ట్ 31 (నిఘా న్యూస్): పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీలో శనివారం బ్రహ్మర్షి పితామహ పత్రీజీ సతీమణి జన్మదినం సందర్భంగా శిష్యురాలు భూలక్ష్మి ఈశ్వర పిరమిడ్ ధ్యాన మందిరంలో ధ్యానంపై అవగాహన కల్పించి సూచనలు ఇచ్చారు. పరిసరాలలోని ప్రజలు మానసిక ఒత్తిడిని జయించాలన్న,ఆరోగ్యంగా ఉండాలన్న ఈ పిరమిడ్ ధ్యాన మందిరంలో పాల్గొని యోగాసనాలు, ధ్యానం చేసి నివారించుకోవచ్చునని పేర్కొన్నారు. ధ్యానం గురించి కరపత్రాలను అందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో భూలక్ష్మి, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.ద

డ్రైనేజీ సమస్యలు పరిష్కరించండి

జలమండలి జీఎం ను కోరిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మల్కాజిగిరి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): మల్కాజిగిరి వినాయక్ డివిజన్ పరిధి లో దీర్ఘ కాలంగా కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణ సమస్యలపై కార్పొరేటర్ క్యాసం రాజ్యలక్ష్మి శనివారం సైనిక్ పూరి జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ అశోక్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలంగా భూగర్భ డ్రైనేజీ ప్రతిపాదనలు పిండింగ్ ఉన్నాయి. కాలనీల్లో డ్రైనేజీలు పొంగడ వలన ప్రజలు అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ వివరించారు. గత మేనేజింగ్ డైరెక్టర్.సుదర్శన్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకపోయినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉపేంద్ర జగదీశ్వర్ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): రాజకీయాల కతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో రూ.1 కోటి 30 లక్షల నిధులతో చేపట్టనున్న హిందూ, ముస్లిం, క్రైస్తవ స్మశాన వాటికలకు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం హయంలో స్మశాన వాటిక పరారీ గోడ నిర్మాణ పనులకు నిధులు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో, పనులు ఆలస్యం అయ్యాయని అన్నారు. ప్రహరీ గోడ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. రాజకీయాల కతీతంగా పటాన్ చెరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వాగులు వంకల వద్ద పోలీసుల పహారా

నారాయణపేట, ఆగస్టు 31 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. రోడ్లపై నుండి నీళ్ల ప్రవాహం వెళుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాలువలు చెరువుల దగ్గరకి ఎవరు వెళ్లరాదని, అలుగులు పారుతున్న రోడ్లపై చెరువుల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తూ ప్రజలు, వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు తెలిపారు. నారాయణపేట సిఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు షేర్నపల్లి వాగును పరిశీలించి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు అటు వెళ్ళరాదు అని పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ తెలిపారు.

రైల్వే సమస్యలకు త్వరలో శాశ్వత పరిష్కారం

పాకాల రైల్వేస్టేషన్ ను సందర్శించిన గుంతకల్ డివిజన్ డిఆర్ఎం

చంద్రగిరి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): పాకాల మండలం పాకాల రైల్వేస్టేషన్ ను గుంతకల్ డివిజన్ రైల్వే డిఆర్ఎం ఎం.విజయ్ కుమార్ శనివారం సందర్శించారు. స్థానిక రైల్వే ఉద్యోగులు డిఆర్ఎంకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో కప్పి సత్కరించారు. ప్రధానంగా రైల్వే స్టేషన్ లో త్రాగు నీటి సమస్య ఉందని,త్వరలోనే తాగునీరు ఏర్పాటు చేస్తామని అన్నారు.పలు సమస్యలపై స్పందించి త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు.పాకాల రైల్వేస్టేషన్ ను మోడ్రన్ రైల్వే స్టేషన్ గా తీర్చిదిద్దామని అన్నారు. కాట్పాడి-పాకాల మీదుగా తిరుపతి రైల్వే స్టేషన్ వరకు డబుల్ రైల్వే ట్రాక్ పనులు త్వరలోనే ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఉద్యోగస్తులు, ప్రజల సౌకర్యార్థంగా పాకాల మీదుగా వెళ్లేటట్టు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.పాకాల ఇన్ఫాంట్ జీసస్ స్కూల్ దగ్గర బ్రిడ్జి నిర్మించాలని స్థానికులు కోరాగా,డిఆర్ఎం పరిశీలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, స్థానిక రైల్వే సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఉద్యోగ విరమణ సన్మానం

కరీంనగర్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): కరీంనగర్ జిల్లా లోని మానకొండూరు మండలం ఊటూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఊటూర్ నందు ఎర్ర స్వరూప రాణి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు హాజరై అభినందనలు తెలియజేస్తూ ఉద్యోగ విరమణ పొందిన స్వరుపరాణికి రావలసిన పెన్షన్ కాగితాలను కూడా ఈ పదవీ విరమణ రోజే అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 37 సంవత్సరాల నుండి విద్యార్థులకు విద్యనందిస్తూ ఈరోజు ఉద్యోగ విరమణ పొందుతున్న ఎర్ర స్వరూపారాణి కి అభినందిస్తూ వారు పనిచేసిన కాలంలో చాలామంది విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని ఉపాధ్యాయులు ఇట్లాంటి సేవలందించడం చాలా అదృష్టమని ప్రస్తుత కాలంలోని ఉపాధ్యాయులు కూడా ఇదే స్ఫూర్తి ని కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, గ్రామ పంచాయతి సిబ్బంది, స్కూల్ ఉపాధ్యాయ బృందం ప్రైమరీ స్కూల్ బృందం, గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఏజేఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి ఆధ్వర్యంలో పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన రేపాక ఈశ్వర్ జయమ్మ కుమార్తె కల్పన వివాహ వేడుకల్లో (దోనూరు ప్రతాపరెడ్డి గార్డెన్)లో వారి కుటుంబ సభ్యులకి ఏజేఆర్ ఫౌండేషన్ 10 వేల రూపాయలు ఏజేఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు.

-వలిగొండ, ఆగస్టు 31 (నిఘా న్యూస్):

పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

చంద్రగిరి, ఆగస్ట్ 31 (నిఘా న్యూస్): పాకాల మండలం పదిపుట్ల బైలు పంచాయతీలో శనివారం ముందస్తుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ తీసుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇంటి వద్దకే లబ్ధిదారులకు చేకూర్చడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. నిరంతరం ప్రజల సమస్యలు తెలిసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అని,వారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ప్రభుత్వం ముందుగా ఆగస్టు 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ వంద శాతం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు.పెన్షన్ దారులు ఇంటి వద్దనే ఉండి పెన్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. తమ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ సమస్యలను తెలపగా వాటిపై స్పందించి పరిష్కరించాలని అధికారులకు

ఆదేశించారు. పార్టీలకతీతంగా కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు,కూటమి ప్రభుత్వం మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు తప్పవు

- **ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి: లిఉప్పల్ సీఐ ఎన్.ఎలక్షన్ రెడ్డి**

ఉప్పల్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఉప్పల్ సీఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి సూచించారు. శనివారం సాయంత్రం కేకేఆర్ గార్డెన్ లో జరిగిన ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మండవనిర్వాకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని అన్నారు. మండవ నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు తాము పరిష్కరిస్తామని పేర్కొన్నారు. నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అందుకు నిర్వాహకులకు పోలీసుల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పాటించవలసిన నియమ నిబంధనాలపై దిశ నిర్దేశం చేశారు. మండపాల పూర్తి బాధ్యత నుండపాల నిర్వాహకుల దేనని ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటు వలన ఏ చిన్న సంఘటన జరిగిన గుర్తించవచ్చు అన్నారు. మండపాల వద్ద మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే

వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ప్రతి మండపం వద్ద విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు మండపాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇనుప వస్తువులతో మండపాలు ఏర్పాటు చేయవద్దని నవరాత్రి వేడుకలు సందర్భంగా మండపాల వద్ద, నిమజ్జనం సమయంలో జె లకు అనుమతి లేదని పోలీస్ శాఖలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవ నిర్వాకులు ట్రాఫిక్ కు అవాంతరాలు ఏర్పడకుండా చూడాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా జరిగేందుకు ట్రాఫిక్ పోలీసులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని వెల్లడించారు.ఈ సమావేశంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రతినిధులతో పాటు ట్రాఫిక్ సిఐ సూర్య నాయక్, ఎస్సైలు కోటేశ్వరరావు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ సక్రమంగా అమలు చేయాలి

మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థులతో కలిసి బోజనం

జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డిఁ, ఆగష్టు 31 (నిఘా న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పక్రియ సక్రమంగా జరుగలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు.శనివారం కంది మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాశీపూర్ ఎనిమల్ బర్త్ సెంటర్స్, ఇంద్రకరణ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ మైనార్టీ రెసి డేన్షియల్ పాఠశాల, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత కూడిన విద్య అందించాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెనూ ప్రకారం నాణ్యత కూడిన భోజనం అ%శీ% దు తుందా అని విద్యార్థులను అడిగి తెలుసు కొన్నారు. కంది మండలంలో శనివారం జిల్లా కలెక్ట క్రాంతి

వల్లూరు శనివారం ఆకస్మిక పర్యటన చేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు తనిఖీలు నిర్వహించారు. ఉదయం కంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, తాసిల్దార్ కార్యాలయం ను, కాశీపూర్ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను, ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను, ఇంద్రకరణ్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు లో రైతుల రుణమాఫీ ఖాతాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని, మెరుగైన విద్య అందించాలని ప్రిన్సిపల్ కు ఆదేశించారు. కాశీపూర్ కుక్కల బర్త్ కంట్రోల్ సెంటర్ ను పరిశీలించారు. జిల్లాలో కుక్కల సంఖ్యను తగ్గించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఇంద్రకరణ్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకును సందర్శించారు. ఋణమాఫీ డబ్బులను రైతుల సేవింగ్ ఖాతాలలో జమ చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

వరంగల్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): బిజెపి వరంగల్-హన్మకొండ జిల్లాల ఆధ్వర్యంలో వరంగల్ బిజెపి జిల్లా గంట రవికుమార్ సభాధ్యక్షతన నిర్వహించిన భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ హాజరైనరు. మొట్టమొదటి సారిగా వరంగల్ జిల్లా కి విచ్చేసిన బండి సంజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికిన వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. అనంతరం హంటర్ రోడ్ లో డీ-కన్వీన్షన్ హల్ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం-2024 సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రధాని ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా జాతీయస్థాయి నుంచి ప్రతి రాష్ట్రం, నగరం, గ్రామం, బూత్ స్థాయి వరకు మన బీజేపీ పార్టీని మన అందరి ఐక్యత తో మరింత విస్తరింప చేయాలనే బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలియజేసారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఉన్న భారతీయ జనతా పార్టీని వచ్చే స్థానిక

సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కార్యకర్తల కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర,జిల్లా నాయకులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలతో ప్రజల నమ్మకం పొందాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాతాశిశు ఆర్యోగ కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు.క్యాజువాలిటి, ఫార్మసీ,వార్డులు పరిశీలించారు. గర్భిణీలు, క్యాజువల్ వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులు, రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఇడిడి ల వివరాలు అడిగి, రెగ్యులర్ గా పర్యవేక్షణ చేస్తున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను పరిశీలించి, ఎంతమంది టెక్నీషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు.మామోగ్రఫి చేపడుతున్నది, ఎన్ని కేసులు చేసింది అడిగి తెలుసుకున్నారు. పరీక్షల రిజిష్టర్ కలెక్టర్ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ ఏ వైద్యసేవలు అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు.ఎన్ని రకాల వైద్యపరీక్షలు, స్కానింగ్ లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి ఆరా తీసారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై చైతన్యం

తేవాలన్నారు. వైద్యాధికారులు, రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి విశ్వాసం పెంచాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ వచ్చే వారితో ప్రేమపూర్వకంగా మెలగాలని, వారికి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జర్వాలతో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి, చికిత్స అందించాలన్నారు. వార్డులో 24 గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలు సాధారణంగా వైద్యపరీక్షలకు వచ్చిన వారికి ఒత్తిడిని జయించే శక్తి కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేటిషన్ రూమ్ ను కలెక్టర్ సందర్శించారు. గర్భిణిలకు ఏనిమిది సార్లు ప్రక్రియ విధానంను డాక్టర్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ కాన్పుల వార్డు, ఐసియు, ఇన్ బోర్న్ యూనిట్, నవజాత శిశు సంరక్షణ కేంద్రం,అమృతం తల్లిపాల కేంద్రం, తల్లిపాలను సేకరించి, నీల్వ ఉంచే కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్ల మరమ్మతులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా.రాంబాబు, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.

పీర్జాదిగూడ, బొడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలలో శనివారం 111 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

-బోడుప్పల్, ఆగస్టు 31 (నిఘా న్యూస్):

పెసర కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తుమ్మల

ఖమ్మం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): వ్యవసాయ మార్కెట్ లో ఏర్పాటు చేసిన పెసర కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన పెసర ను మంత్రి పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల తేమ శాతం నిర్ధారిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉందన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ఉన్న పెసరకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా మార్క్ ఫెడ్ అధికారి సునీత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, రైతులు తదితరులు వున్నారు.

నిమోనియా లక్షణాలను నిర్లక్ష్యం చేయొద్దు

శిశు వైద్య నిపుణులు డాక్టర్ పి.అనిత

తాండూరు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): నిమోనియా వ్యాధి ఊపిరితిత్తుల వ్యవస్థకు సంబంధించిన వ్యాధి అని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి. అనిత వెల్లడించారు. నిమోనియా అనేది ఊపిరితిత్తులకు సోకే ఇన్ఫెక్షన్ వలన, బ్యాక్టీరియా వైరస్ ద్వారా సంక్రమిస్తుందని తెలిపారు. 5 సంవత్సరాల లోపు చిన్నారులకు నిమోనియా వ్యాధి సంక్రమించడానికి ఆస్కారం ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాండూరు పట్టణ కేంద్రంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దరిమీది రవిశంకర్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల వైద్యనిపుణులు నవజాత శిశువులకు, చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. నిమోనియా లక్షణాలతో రోజుకు నలుగురు నుండి ఐదు మంది చిన్నారులకు చిన్నారుల తల్లిదండ్రులు ఆసుపత్రికి తీసుకుని వస్తున్నారని వెల్లడించారు.వర్షాకాలం కొనసాగుతుంది కావున. చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారుల ఆరోగ్య%శీ% విషయంలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని సూచించారు. ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చు కార్యక్రమంలో భాగంగా నిమోనియా నివారణ టీకాలను చిన్నారులకు తప్పనిసరిగా ఇప్పించాలని వెల్లడించారు. జలుబు దగ్గు ఉన్నవారితో చిన్నారులకు దూరంగా ఉంచడం, అధిక జనసాంద్రత గల ప్రదేశాలలో చిన్నారులు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి. పైన సూచించిన ఆరోగ్య జాగ్రత్తలు పాటించినప్పటికి జ్వరం, దగ్గు, ఆయాసం, అధికసార్లు ఊపిరి పీల్చడం, శ్వాస తీసుకునే క్రమంలో కడుపులో డొక్కలు మళ్లీ మళ్లీ ఎగరవేయడం, తెమడ అధికంగా రావడం, వాంతులు అవుతుంటే ఇవన్నీ నిమోనియా లక్షణాలుగా పరిగణించి, సూచించిన లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో చిన్న పిల్లల వైద్య నిపుణులను సంప్రదిస్తే యాంటీబయాటిక్ మాత్రలతో, ఔషధాలతో న్యూమోనియా వ్యాధిని తగ్గించడం జరుగుతుందని చిన్నపిల్లల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. వర్షాకాలంలో చిన్నారుల తల్లిదండ్రులు వర్షాకాల ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, చిన్నారులకు సురక్షితమైన ఆరోగ్యానికి తోడ్పాటు అందిస్తారని, చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి కృషి చేస్తారని ఆకాంక్షించారు.

పల్లి దవాఖాన సేవలపై అవగాహన కల్పించాలి

పల్లె దవాఖానాను తనిఖీ చేసిన కలెక్టర్ గౌతమ్

శామీర్ పేట, ఆగస్టు 31 (నిఘా న్యూస్): పల్లె దవఖానాలలో ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పల్లె దవఖానా అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహాన కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ను మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం ఆదేశించారు. శనివారం శామీర్ పేట్ మండలంలోని ఆలియాబాదులోని పల్లె దవఖానాను కలెక్టర్ తనిఖీ చేసారు. పల్లెదవఖానాను పరిశీలించి రోజుకు ఎంత మంది ఓపి పెషంట్లు వస్తారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ఒపి పెషంట్ల సంఖ్యను పెంచేలా ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పల్లె దరఖానా అందించే వైద్య సేవల గురించి ప్రజలకు అవగాహాన కల్పించాలని కలెక్టరు ఆదేశించారు. పల్లె దవఖానాలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పల్లెదవఖాలలో అందించే వైద్య సేవల రికార్డుల గురించి అడిగి రిజిష్టర్లను పరిశీలించారు. ప్రసవాల సంఖ్య, వ్యాక్సినేషన్, ఇమ్యూనైజేషన్ గురించి అడిగి వాటి నమోదు రిజిష్టర్లను తనిఖీ చేసారు. రిజిష్టర్లలో నమోదు సరైన విధంగా లేవని, ఎప్పటి రికార్డులను అప్పుడే నమోదు చేయాలని రిజిష్టర్లలో ఖాళీలు ఉండకూడదని సూచించారు. ఈడిడి క్యాలెండరును, వంద కాలమ్ రిజిష్టరును తప్పనిసరిగా నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ప్రసవాల సంఖ్యను, వ్యాక్సినేషన్ ను పెంచాలన్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ప్రసవాలకు అవసరమైన నవీకరణయంత్రాలను తెప్పించుకోవాలని కలెక్టర్ సూచించారు. మందుల గదిని పరిశీలించి మందుల నమోదు రిజిష్టర్లను, పేషంట్లకు మందులు అందించిన రిజిష్టర్లను తనిఖీ చేసి గత నాలుగు నెలలుగా పేషంట్లకు మందులు ఇచ్చిన రికార్డుల నమోదు సరిగా లేదని కలెక్టరు అసంతృప్తి వ్యక్తం చేసారు.రిజిష్టర్ల నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను కలెక్టరు ఆదేశించారు. డెలివరీలకు హైడ్రాలిక్ టేబుల్ ఉపయోగించాలి. అనంతరం శామీర్ పేట్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి, అక్కడ ఉన్న వైద్య సిబ్బంది ఎంత మంది ఉన్నారు

అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు అందించే సేవలను మెరుగు పరిచి మరింత విస్తృతం చేయాలని వైద్యులకు సూచించారు. ఆసుపత్రిలో ఉన్న డెంటల్, ల్యాబ్ విభాగాలు పరిశీలించి వాటి పనితీరును డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిని తనిఖీ చేస్తూ ల్యాబ్ రిజిస్టర్లను,రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎన్ర్యాపిడ్ కిట్లను ఉపయోగిస్తారని అడిగి, వారానికి కనీసం 1500 వందల కిట్లను ఉపయోగించాలని సూచించారు. లేబర్ రూం పరిశీలించి హైడ్రాలిక్ డెలివరీ టేబుల్ ను తెప్పించుకోవాలని, అందుకు అవసరమైన నిధుల కోసం ప్రణాళిక తయారు చేసి నివేదిక పంపాలని కలెక్టరు తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన మరమ్మత్తులను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ రఘునాథస్వామి, శామీర్ పేట్ ఎంపిడిఓ మమతా బాయి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికులకు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఏఐటిసి నాయకులు చిరంజీవి. ఆర్టీసీ కార్మికుని సన్మానించిన ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జనార్ధన్ నిజాంపేట్‌ని ఏఐటీయూసీ నాయకులు చిరంజీవి సన్మానించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తన ఉద్యోగరీత్యా ఆర్టీసీ కండక్టర్ గా ప్రజలకు సేవలు అందించారు మంచి తనానికి మారు పేరుగా నిలిచారు. సమాజంలో తన వృత్తికి మంచి పేరు తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో చింటూ నరేష్ లక్ష్మణ్ ప్రశాంత్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

-నారాయణఖేడ్, ఆగస్టు 31 (నిఘా న్యూస్):

అనుపల్లిలో పింఛన్ల పంపిణీ జాతర

రామచంద్రాపురం, అగస్ట్ 31 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా రామచంద్రా పురం మండలం, అనుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను శనివారం మాజీ ఎంపీపీ డి. బిందు మాధవి, పంచాయతీ కార్యదర్శి భువనలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఒక్కరోజు ముందుగానే సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండి విజయ్ కుమార్ రెడ్డి, కామసాని మోహన్ రెడ్డి, ఆకా దేవరాజులు, లోశెట్టి మురళి, బొడ్డు అల్లెయ్య, బి సురేష్ రాయలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శనివారం పేదలకు అన్నదానం

తిరుపతి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): ఈ జన్మలోనే మనం ఇలా ఉన్నాము మరి జన్మలో మహారాజులు లాగా పుట్టొచ్చని గోవిందసేవ మండలి వ్యవస్థాపకులు చంద్రమౌళి అన్నారు. ప్రతి శనివారం జరిగే పేదలకు అన్నదాన కార్యక్రమంలో ఈ శనివారం ఉదయం పేదలకు టిఫిన్ ప్యాకెట్లు వాటర్ బాటిల్ లో బిస్కెట్లు అందజేసి అనంతరం వాళ్లు మాట్లాడుతూ గత జన్మలో మనం ఏం చేశామో మనకు తెలియదు. ఈ జన్మలో మనం ఇలా ఉన్నాం మరి జన్మలో మంచిగా మంచి జీవితాన్ని అనుభవించాలంటే ఇప్పుడు మనము మంచి చెడులను తెలుసుకొని ఎదుటి వారికి సాయం చేస్తూ మానవత్వంతో బ్రతకాలని అప్పుడే మనకు మరుజన్మలో మంచి జీవితాన్ని భగవంతుడు ప్రసాదిస్తాడని అన్నారు. అనంతరం శ్రీవారి గోవింద నామాలను స్తుతిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం కూడా ధర్మో రక్షతి రక్షితః అన్న దీంతో ధర్మం ప్రకారం నడుస్తుందని మనం కూడా అలాగే జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీలు సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు, శ్రీవారి భక్తులు జగన్నాథం తన కుటుంబ సభ్యులు మిత్రబృందం పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఐటీడీఏ పిఓ అపూర్వ

చింతూరు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): చింతూరు ఐటిడిఎ నందు డివిజనల్ స్థాయి అధికారులతో ప్రాజెక్టు అధికారి అపూర్వ భారత్ సమావేశం నిర్వహించడం జరిగినది. తదనంతరం చట్టి -2 అంగన్వాడి కేంద్రం సందర్శించడం జరిగింది. అంగన్వాడి కేంద్రం పరిశుభ్రత, నిర్వహణను పరిశీలించి,ప్రీ స్కూల్ పిల్లలతో ముచ్చటించారు. అంగన్వాడి కేంద్రం నందు ఎలక్ట్రిసిటీ సమస్యను గమనించి వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను పరిస్కరించవలసినదిగా ఆదేశించారు. పోషణ మా ప్రారంభ వేడుకలో భాగంగా తల్లి పేరుమీద ఒక చెట్టు మన రేపటి కోసం అనే కార్యక్రమంలో పాల్గొని అంగన్వాడి కేంద్రం నందు మొక్క నాటడం జరిగినది. ప్రతీ అంగన్వాడి కేంద్రంలో సమయానికి అనుబంధ పోషకాహారం ప్రీ స్కూల్ పిల్లలకు అందేవిధంగా చూడాలని, ఆహారం నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు చింతూరు ఆఫీస్ నందు, ప్రాజెక్ట్ పరిధిలో అన్నీ అంగన్వాడి కేంద్రాల్లో" ఏక్ పేడ్ మా కే నామ్" ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు.

92 మంది పోలీసులకు రివార్డులు

విశాఖపట్నం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): సిబ్బంది సంక్షేమంతో పాటుగా వారు అందించిన సేవలను గుర్తిస్తూ 92 మందికి విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి రివార్డులు అందజేశారు. పోలీస్ కమిషనరేట్ లో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. హోంగార్డు నుంచి సీఐ స్థాయి అధికారుల వరకు వారు నిర్వహిస్తున్న విధులకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి నెల ప్రతిభ కనబరిచిన వారికి రివార్డులు అందజేస్తూ చేసి ప్రోత్సహిస్తున్నట్లు సిపి తెలిపారు.

రెండు నెలల్లోనే.. కూటమి ప్రభుత్వం మార్పు తేగలిగింది

పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

పెద్ద పంజాణి అగస్ట్ 31 (నిఘా న్యూస్): గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రిగా ఉన్న ఆయన పలమనేరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో పూర్తిస్థాయి రోడ్ల నిర్మాణానికి ఈఏపీ (ఎక్స్టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్) ద్వారా 147.77 కోట్లను మంజూరు చేయించారు. అయితే 2019 ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టాక ఆ పనులను గత పాలకులు తుంగలో తొక్కారు. ఇలా ఉండగా ఈ మధ్య జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో వైకాపా పాలకులు గ్రామాలలో అభివృద్ధి చేపట్టక పోగా అమర్నాథ్ రెడ్డి పై దుష్ప్రచారం చేశారు. ఇదే సమయంలో ప్రచారం నిర్వహించిన అమర్నాథ్ రెడ్డి మంజూరైన పనులను వైకాపా నేతలు అభివృద్ధి చేయక తనపై నిందలు వేస్తున్నారని ప్రజలకు వివరించడంతో పాటు తాను గెలిచిన వెంటనే పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా పెద్దపంజాణి మండలంలోని చలమంగళం పంచాయతీ పరిధిలో రూ. 2.22 కోట్లతో 4.20 కి.మీ మేర జరుగుతున్న రోడ్డు పనులను ఆయన శనివారం పర్యవేక్షించారు. ఇప్పటికే ముద్దేపల్లి, ఎగువ ముద్దేపల్లి,దిగువ ముద్దేపల్లి కొత్తూరు, సుల్లేరు గుట్టలలో జరిగిన రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ముద్దేపల్లిలో గ్రామస్తులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులను చేపడుతున్నామని, గత పాలకులు తనపై చేసిన దుష్ప్రచారంపై ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ఆయన కోరారు. జీవితాంతం తన ప్రజా సేవలోనే రాణిస్తానని భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని తెలియజేశారు. దశాబ్దాలుగా కలగన్న తమకలను రెండు నెలల్లోనే నెరవేర్చినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సామాజిక పింఛన్ల పంపిణీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి శనివారం పాల్గొన్నారు. చలమంగళం పంచాయతీలోని ముద్దేపల్లి, వడ్డూరు, సుల్లేరు గుట్టలలో పింఛన్ దారులకు ఆయన పింఛన్లను అందచేశారు. అర్హత ఉన్నా గత ప్రభుత్వంలో తమకు పెన్షన్లు ఇవ్వలేదని పలువురు ఆయనకు విన్నవించుకున్నారు. అదేవిధంగా గ్రామంలో నీరు, రేషన్ దుకాణాల ఏర్పాటు చేయించాలని గ్రామస్తులు కోరగా అందుకే ఆయన అంగీకరించారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్,చలపతి, సుధాకర్ రెడ్డి, మురహరి రెడ్డి, రోజా రెడ్డి, శ్రీరాములు, నాగిరెడ్డి,భాస్కర్, లతో పాటు ఎంపీడీవో అబ్దుల్ రహీం, పంచాయతీ సెక్రటరీ శశి కళ, ఏపీఎం కృష్ణప్ప మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ లో.. తిరుపతిని ప్రథమ స్థానంలో నిలుపుదాం

సెప్టెంబర్ 14 నుండి స్వచ్ఛత సేవా కార్యక్రమాలు

తిరుపతి ముంచిపల్ కమిషనర్ ఎన్.మౌర్య

తిరుపతి, అగస్ట్ 31 (నిఘా న్యూస్): దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్వచ్ సర్వేక్షన్ పోటీల్లో మన తిరుపతిని ప్రథమ స్థానంలో నిలిపెందుకు అందరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ప్రజలకు, అధికారులకు పిలుపునిచ్చారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో స్వచ్ సర్వేక్షన్ పోటీలపై వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ లో వందశాతం ఇంటింటి చెత్త సేకరణ జరుగుతున్నదని అన్నారు. అయితే ప్రజలు నగరంలో అక్కడక్కడా చెత్త కుప్పలుగా పడేయకుండా మీ ఇంటికి వస్తున్న మా వారికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని ప్రజలని కోరారు. తడి, పొడి చెత్త పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా భావన నిర్మాణ వ్యర్థాలు వేయకుండా చర్యలు తెయనుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 14 నుండి 15 రోజుల పాటు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞలు, నగరంలో ప్రత్యేకంగా పరిశుభ్రత కార్యక్రమాలు, సపాయి మిత్రలకు ఆరోగ్య పరీక్షలు, తదితర

కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. స్వచ్ సర్వేక్షన్ లో తిరుపతి ని ప్రథమ స్థానంలో నిలిపెందుకు అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్స్ చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.సి.పి.శ్రీనివాసులు రెడ్డి, డి.ఈలు సంజయ్ కుమార్, రాజు, శ్రావణి, నరేంద్ర, తేజస్విని, శానిటరీ సూపర్ వైజర్స్ చెంచయ్య, సుమతి, మస్తాన్ తదితరులు ఉన్నారు.

వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

నగర పాలక సంస్థ కమిషనర్ వి.సి.ఎన్.మౌర్య

తిరుపతి, అగస్ట్ 31 (నిఘా న్యూస్): వినాయక చవితి ఉత్సవాలను పకడ్బందీగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సజావుగా నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనర్, తుడా వి.సి.ఎన్.మౌర్య అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక తుడ సమావేశ మందిరంలో రానున్న వరసిద్ధి వినాయక ఉత్సావాల నిర్వహణ, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ, నిర్వాహకులు తదితరులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుందామని అన్నారు. తిరుపతి నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు టీటీడీ సహకార సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ సహకరించాలని అన్నారు. మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉంటుందని, లక్షల విగ్రహాలు పూజింప బడతాయని మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు జరిగే ప్రాంతాల్లో, డెకరేషన్ లైటింగ్ ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లీచింగ్, శానిటేషన్, త్రాగు నీరు, స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్ ఏర్పాటు పట్టిస్తంగా ఉండాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమం కొరకు నీటి నిల్వ తగినంత ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. వినాయక సాగర్, చెన్నాయ గుంట, దామినేడు వద్ద నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ఆర్టీసీ వారు బస్ ట్రాఫిక్ రూట్ సమన్వయం పోలీస్ వారితో చేసుకోవాలని సూచించారు. అంబులెన్స్ ల ఏర్పాటు, ప్రథమ చికిత్స ఏర్పాటు ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెన్నాయ గుంట వద్ద కరకట్ట పరిశీలించాలని సూచించారు. ఏపీఎస్పీడిసిఎల్ వారు పవర్ కట్ లేకుండా చూడాలని, నిమజ్జన ప్రాంతంలో జనరేటర్ తదితర ఏర్పాట్లు ఉండాలని సూచించారు. మునిసిపల్ అధికారులు సమన్వయంతో వినాయక విగ్రహ ఏర్పాట్లు, నిమజ్జన ఏర్పాట్లు సామరస్యంగా ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పండుగ వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తెజ్ రెడ్డి, తుడా సెక్రెటరీ వెంకట నారాయణ,మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ అన్వేష్ రెడ్డి, తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ ప్రతినిధులు సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, ఆర్.సి మునికృష్ణ, మాగంటి గోపాల్ రెడ్డి, గుండాల గోపి నాథ్, అజయ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న సహాయకుడు బందారి రవీందర్ జన్మదిన వేడుకలు పీర్జాదిగూడలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బందారి రవీందర్ మాట్లాడుతూ తనను అభిమానించే మిత్రుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలో ప్రసాద్ రాజు,షబ్బీర్ అలీ,పుట్ట గిరి,మధు, సందీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

-మేడిపల్లి, ఆగస్టు 31 (నిఘా న్యూస్):

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో మంత్రి సమీక్ష

శ్రీకాకుళం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): వాయుగుండం కారణంగా కురుస్తున్న వర్షాలు వలన ప్రజలకు ఎటువంటి నష్టం జరుగకుండా ప్రభుత్వ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు కోరారు. రేపు ఆదివారం అయినప్పటికీ ప్రజల రక్షణ కోసం మనం కృషి చేద్దాం అన్నారు. ప్రజల భద్రతే మన బాధ్యత అని చాటి చెబుదాం అని పిలుపు ఇచ్చారు.శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య, విద్యుత్, వ్యవసాయ, పంచాయతీ, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖలతో పాటు అన్ని శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. మానవతా దృక్పథంతో పని చేయడంలో శ్రీకాకుళం జిల్లా అధికారులు ముందుంటారని, ప్రజల భద్రతే మన బాధ్యత అని చాటి చెబుదాం అని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సూచించారు. ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పర్యాటక ప్రాంతాల మూసివేత

చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డు మూసివేత

చింతూరు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): చింతూరు – మారేడుమిల్లి ఘాట్ రహదారిని మూసి వేస్తున్నట్లు మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపారు. మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో పాటు మరో మూడు రోజులు పాటు తుపాన్ ఉన్న నేపథ్యంలో ఘాట్ రహదారిలోని కొండ చరియలు విరిగి పడే అవకాశం ఉన్నందును ప్రస్తుతం ఘాట్ రహదారి మూసి వేయడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క వాహనం ఘాట్ రహదారిలో అనుమతించ బడవని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ విషయాన్నీ దృష్టిలో పెట్టుకొని రాజమండ్రి వైపు వెళ్లే ప్రయాణికులు చింతూరు వైపు వచ్చే ప్రయాణికులు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఘాట్ రహదారిలో మళ్ళీ ప్రయాణాలు పునరుద్దించే విషయం తెలియజేస్తా మన్నారు. మోతుగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల పర్యాటక ప్రాంతాలను మూసి వేస్తున్నట్లు తెలిపారు. ఏజెన్సీలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆయా పర్యాటక ప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నమన్నారు. మోతుగూడెం పరిధిలోని పోల్లూరు జలపాతం, సోకిలేరు వ్యూ పాయింట్, పుష్ప బ్రిడ్జ్ స్పాట్‌తో పాటు అన్ని పర్యాటక ప్రాంతాలను మూసి వేయడం జరిగిందన్నారు. అదే విధంగా వాగులు, వంకలు, జలపాతాలు సందర్శించటానికి పర్యాటకులు ఎవరు రావద్దని వచ్చి ఇబ్బందులు గురికావద్దని మోతుగూడెం ఎస్సై గోపాలరావు తెలిపారు.

నేడు ఉద్యమ కారుల చైతన్య యాత్ర

మహిళా కమిటీ నాయకురాలు గంధమల్ల మల్లమ్మ

వలిగొండ, ఆగస్టు 31 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా నేడు ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైతన్య యాత్రను జయప్రదం చేయాలని మహిళా కమిటీ నాయకురాలు గంధమల్ల మల్లమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి ఝార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన రాష్ట్రంలో కూడా అమలు చేసి ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఆమె అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడి కేసులు కాకుండా నష్టపోయిన ఉద్యమకారులను గుర్తించడానికి ఒక కమిటీని వేయాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గురుకుల బాలికలను... బూతులు తిడుతున్న ఉపాధ్యాయులు

గుడులపై ఉన్న ప్రేమ బడులపై లేదాయే

డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

హన్మకొండ, ఆగస్టు 31 (నిఘా న్యూస్): శంషాబాద్ మండలం పాలమాకుల గురుకుల బాలికల ను కులం పేరుతో, బూతులు తిడుతూ నాణ్యమైన ఆహారం అందించకుండా నిర్లక్ష్యం, వివక్ష పాటిస్తున్న ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చదువుకొవాల్సిన బాలికలు రోడ్డు ఎక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్,కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.విద్యాలయలో కనీస వసతులను కల్పించాలన్నారు.గురుకుల విద్యార్థులకు బడ్జెట్ కొతలు లేకుండా చూడలన్నారు. గుడుల మీద వున్న దృష్టి బడులపై సారించి ఆధునికమైన వసతులతో తీర్చిదిద్దాలన్నారు.

బై నంబర్లతో రిజిస్ట్రేషన్

యధేచ్ఛగా ప్రభుత్వ స్థలాలు పార్కుల కబ్జా కాపాడాలని కలెక్టర్ కు బిజెపి వినతి

బాలాపూర్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్ లో మారుతి నగర్ లో స్ట్రీట్ నంబర్ 4 కు సంబంధించిన ఓపెన్ ల్యాండ్ లో జరుగుతున్న భవన నిర్మాణాలపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ కాలనీలలో జరుగుతున్న అక్రమ కట్టడ్డాలకు అడ్డుకట్ట వేయాలని, ప్రభుత్వ భూములను బై నంబర్లతో కబ్జాదారులు విక్రయిస్తున్నారని వీటిని అరికట్టాలని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజీవైఎం అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణ రెడ్డి అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. కాలనీలో ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేసి విక్రయించడంతో దాని ప్రభావం కాలనీలో జరుపుకొనే గణేష్ నవరాత్రుల మండపాలపై పడుతుందని, మండపాలకు స్థలాలు లేకుండా పోయాయని అన్నారు. ఈ సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చర్యలు తీసుకోలేదని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. బడంగ్ పేట్ లో కబ్జాలకు గురైన చెరువులు, నాలాలకు సంబంధించిన వివరాలు సేకరించి వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నాగారంలో చెరువుల కబ్జా

హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేసిన జేఏసీ నేతలు

నాగారం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ ఎఫ్ టీ ఎల్ స్థలాల్లో అక్రమంగా నిర్వహించిన కట్టడాలపై హైడ్రా ఉద్యమం ఒక చారిత్రాతకమని కొనియాడుతూ శనివారం హైడ్రా కార్యాలయంలో నాగారం మున్సిపల్ పట్టణ జేఏసీ టీం ప్రెసిడెంట్ జయ కుమార్,జనరల్ సెక్రటరీ గంధ్ర కమలాకర్,టీం సభ్యులు నందకిషోర్, రవి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీలోని జలబాయి కుంట, కొమటి కుంట, దాయర్ కుంట, చెర్లపల్లి చెరువు, డ్రైనేజీల ఆక్రమణలు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ల భూములు, సరస్సుల వివరాలను సమర్పించారు. ఈ లేఖపై జేఏసీ సభ్యులే కాకుండా అన్ని రాజకీయ పార్టీల సభ్యులు సంతకాలు చేసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన అక్రమ కట్టడాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జేఏసీ టీం సభ్యులు కోరారు.

పోర్టును సందర్శించిన రాజ్యసభ పిటీషన్స్ కమిటీ

విశాఖపట్నం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): దేశవ్యాప్తంగా అడుగంటిపోతున్న నదుల సంరక్షణ పునరుద్ధరణపై రాజ్యసభ సభ్యుడు సుజిత్ సింగ్ అధ్యక్షతన పిటిషన్స్ కమిటీ సమీక్షించింది. శనివారం విశాఖపట్నం పోర్టులో బృందం పర్యటించింది. ఏపీ హిందుస్థాన్ షిప్ యార్డ్ ఏపీ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ ఏపీ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వంటి ప్రధాన సంస్థలు పాల్గొన్నారు.

యేనె గుట్టలను... యధేచ్ఛగా తవ్వేస్తున్న మాఫియా

ఆరు మట్టి టిప్పర్లను అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్ అధికారులు

సిద్దిపేట, ఆగస్టు 31 (నిఘా న్యూస్): కొమురవెల్లి మండల శివారులోని యేనె గుట్టలను గత ఐదారు నెలల నుండి కొండపాక గ్రామానికి చెందిన కొందరు యథేచ్ఛగా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ఈ విషయం సంబంధిత రెవిన్యూ, మైనింగ్ అధికారులకు తెలిసిన ప్రేక్షక పాత్ర వహిస్తుండడంతో, శుక్రవారం రాత్రి సిద్దిపేట జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారి జానకిరామ్ రెడ్డి అక్రమ మట్టి రవాణ తరలిస్తున్నారన్నది విశ్వసనీయమైన సమాచారం మేరకు, కొమురవెల్లి ఎస్సై రాజుతో కలిసి తన సిబ్బందితో అక్రమ మట్టి తవ్వకాలు చేపడుతున్న స్థలానికి చేరుకొని అక్రమంగా మట్టిని పెకిలిస్తున్న ఇటాచితో పాటు ఆరు టిప్పర్లను అదుపులోకి తీసుకొని కొమురవెల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇందులో మూడు టిప్పర్లలో మట్టిని నింపి ఉన్నాయి. మరో మూడు టిప్పర్లు మట్టిని నింపించుకొనుటకు సిద్ధంగా ఉన్నాయని టాస్క్ ఫోర్స్ అధికారి వివరించారు.

ఇంతకు ముందు టిప్పర్లు సీజ్ అయినా ఆగని మట్టి దందా యథేచ్ఛగా సహజ సంపదను దోచుకుంటున్న మట్టి మాఫియా ఆజ్యం పోస్తున్నది ఎవరో కానీ టిప్పర్లు సీజ్ ఐనా వారి అక్రమ మట్టి రవాణ మాత్రం ఆగడంలేదు. కొంతమంది సంబంధిత అధికారుల వల్ల వాల్టా చట్టానికి తూట్లు పడడంతో భూగర్భజలాలు అడుగంటి పోయి, వ్యవసాయ భూములు బీడువారి నోర్లు తెరుస్తున్నాయి.

అక్రమ తవ్వకాలు ఒకచోటు కాదు..

సిద్దిపేట జిల్లాలోని కొండపాక, ఖమ్మంపల్లి, తిమ్మారెడ్డి పల్లి, కుకునూర్ పల్లి, తొగుట, శివారుల్లో ఉన్న చెరువులు కుంటలతో పాటు యేనె గుట్టలను సైతం యథేచ్ఛగా అక్రమంగా పెకిలించి మట్టిని తరలిస్తున్నారు. ఇదంతా మండల రెవిన్యూ, మైనింగ్ అధికారులు కనుసన్నల్లోనే జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు ఉదరణగా కొమురవెల్లి మండలం రాజీవ్ రహదారికి ఆమడ దూరం కూడా ఉండదు. ప్రతి నిత్యము ఇరవై నాలుగు గంటలు కరీంనగర్ నుండి హైదరాబాద్ కు వెళ్ళే వాహనాల రాకపోకలతో రద్దిగా ఉండె రాజీవ్ రహదారిపై అక్రమంగా మట్టిని తరలిస్తున్నా మట్టి టిప్పర్లు వ్యతిరేక దిశలో అతివేగంగా వస్తుంటే, సంబంధిత పోలీస్ అధికారి పరిధిలోకి వచ్చిన ఏలాంటి చర్యలు తీసుకోరు, వీరు అక్రమార్జనకు అలవాటు పడడం వల్ల అక్రమ మట్టి తరలింపు వాహనాల తాకిడికి ఎన్నో ప్రమాదాలు జరిగి ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడంతో పాటు వికలాంగులు అవుతున్నారు. ఇంత జరుగుతున్నా రెవిన్యూ, మైనింగ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వల్లే ఇలాటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇదే విషయంపై పోలీసులకు సమాచారాన్ని ఎవరైనా అందిస్తే అది రెవిన్యూ అధికారుల పని మాకు సంబంధంలేదంటారు. సమన్వయంతో అధికారులు చేపట్టవలసిన చర్యలు, తీసుకోక పోవడం వల్లే అక్రమ మట్టి వ్యాపారులు రెచ్చిపోతున్నారు. అంతే కాకుండా చెరువులు, కుంటలు, యేనె గుట్టలతో పాటు మల్లన్న సాగర్, రంగనాయక్ సాగర్ ప్రాజెక్టుల నుండి సాగునీటి కోసం పెద్దఎత్తున తవ్విన కాల్వ మట్టిని ఇరువైపులా సమీప ప్రాంతంలో గుట్టలవలె పోసిన మట్టిని కూడా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తరలించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి లక్షల రూపాయలు గడిస్తున్నారు. జానకిరామ్ రెడ్డి చొరవతో ఇప్పటికైనా ఈ అక్రమార్కులకు కళ్లెం పడుతుందో చూడాలి.

తీరప్రాంత మండలాలకు ప్రత్యేక అధికారులు

కుండపోత వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు

శ్రీకాకుళం, ఆగస్టు 31 (నిఘా న్యూస్): తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని 11 తీర ప్రాంత మండలాలకు తుఫాను పర్యవేక్షక అధికారులను నియమిస్తూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అదేశాలు జారీ చేశారు. తీర ప్రాంత మండలాలైన రణస్థలానికి కొవ్వాడ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మణమూర్తి (ఫోన్ :9121251111), ఎచ్చర్లకు డ్వామా పిడి జివి.చిట్టి రాజు (ఫోన్:8790008399), శ్రీకాకుళం మండలానికి జెడ్పీ సీఈఓ డి.వెంకటేశ్వరరావు (9100997770), గారకు ఐసిడిఎస్ పీడి, బి.శాంతి శ్రీ (9440814582), పొలాకికి డిపిఓ ఆర్.వెంకట రామన్ (8919364818), సంతబొమ్మాళికి వంశధార యూనిట్ 4 ప్రత్యేక అధికారి జేవిఎస్.రామ్మోహన్ రావు (9440422302), వజ్రపు కొత్తూరుకు జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ ఉమామహేశ్వరరావు (9866530885), మందసకు జిల్లా కోపరేటివ్ అధికారి బి.నగేష్(7093930101), సోంపేటకు మైన్స్ డిడి ఎస్.కే.వి సత్యనారాయణ (9502225511), కవిటికి ఉద్యానవన శాఖాధికారి ఆర్.వి.ప్రసాద్ (7995086758), ఇచ్చాపురం మండలానికి డ్వామా ఏపిడి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి (6309998070)లను తుఫాను పర్యవేక్షక అధికారులుగా నియమించారు.

మేడిపల్లి మండల పరిధిలోని బఫర్ జోన్ లో నిర్మించిన నిర్మాణాలకు రెవెన్యూ అధికారుల నోటీసులపై స్థానికులు నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా తాము అనేక సంవత్సరాలుగా పన్నులు కడుతూ, అనుమతులు తీసుకొని నివసిస్తున్నామని ఇటువంటి పరిస్థితులలో తమ ఇండ్లను కూల్చి వేయాలని నోటీసులు పంపడం పట్ల వారు ఆందోళన వ్యక్తపరిచారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మల్లారెడ్డికి వారు ఫిర్యాదు చేశారు.

– మేడిపల్లి, ఆగస్టు 31 (నిఘా న్యూస్):

ఉస్మానియా మెడికల్ కాలేజీలో...

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

హైదరాబాద్, ఆగస్టు 31 (నిఘా న్యూస్): ఉస్మానియా మెడికల్ కాలేజీ 1978 బ్యాచ్ కు చెందిన వైద్య విద్యార్థుల సమ్మేళనం నేటి ఆదివారం మెడికల్ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు డాక్టర్ బలరాం, డాక్టర్ హరిబాబు తెలిపారు. 1978 సెప్టెంబర్ ఒకటవ తేదీన తాము తొలిసారి మెడికల్ కాలేజీలో ప్రవేశం పొంది కలుసు కున్నామని, ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గత అనుభవాలను నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకునే దిశగా సమ్మేళనం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో వైద్య చికిత్సలో పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చ జరుగుతుందన్నారు. చికిత్స చేసే సమయంలో తమ అనుభవాలను పంచుకుంటామని, ఈ కారణంగా ప్రజలకు మెరుగైన సేవలు చేసే అవకాశం కలుగుతుందని ఉస్మానియా మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు డాక్టర్ బలరాం, డాక్టర్ హరిబాబు ప్రకటించారు.

ప్రతి చెరువును పరిరక్షిస్తాం

ఈదులకుంట చెరువును పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

శేరిలింగంపల్లి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): ఆక్రమణల కు గురవుతున్న శేరిలింగంపల్లి మండలం లోని ఖానామెట్ లో ఈదులకుంట చెరువును హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ రెవెన్యూ, హైడ్రా అధికారులతో కలిసి పరిశీలించారు. గత కొంతకాలంగా పత్రికల్లో వచ్చిన కథనాలు, సీపీఎం నాయకుల ఫిర్యాదు నేపథ్యంలో శనివారం మాదాపూర్ డివిజన్ ఖానామెట్‌లో ఈదుల కుంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఖానామెట్ సర్వే నెంబర్ 7లో గల 6ఎకరాల 5గుంటల విస్తీర్ణం గల ఈదుల కుంటను ఓ రియలేస్టేట్ సంస్థ చెరువును పూడుస్తున్నారని సీపీఎం నాయకులు శోభన్, కృష్ణలు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకువచ్చారు. విలేజ్ మ్యాప్ ను పరిశీలించిన ఆయన శేరిలింగంపల్లి ఆర్ ఐ శ్రీనివాస్, సర్వేయర్ జగదీష్ లను అడిగి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువుల పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఈదులకుంట చెరువు ఆక్రమణలను పూర్తిగా తొలగిస్తామని అన్నారు. శేరిలింగంపల్లి మండలంలోనే అత్యధిక చెరువులు కబ్జాలకు గురైనట్లు గుర్తించామని ప్రతీ చెరువును కాపాడేందుకు కృషి చేస్తామని రంగనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హైడ్రా సిబ్బంది, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పటాన్ చెరు, అమీన్ పూర్‌లో రంగనాథ్ పర్యటన

చెరువుల కబ్జాలను పరిశీలించిన అధికారులు

పటాన్‌చెరు, ఆగస్టు 31 (నిఘా న్యూస్): చెరువులు, కుంటలు, వాగుల పరిరక్షణే లక్ష్యంగా దూసుకెళ్తున్న హైడ్రా బృందం పటాన్ చెరు నియోజకవర్గంలో హల్ చల్ చేసింది. హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువు, అమీన్ పూర్ లోని శంభునికుంట, వెంకటరామ్ నగర్ కాలనీ, బంధం కొమ్ము చెరువులను సందర్శించి హైడ్రా కమిషనర్ రంగనాథ్, అధికారుల బృందం పరిశీలించారు. చక్రపురి కాలనీలో ప్రైవేటు భూమికి సంబంధించిన వివాదంపై ఫిర్యాదు అందుకున్న హైడ్రా అధికారులు అక్కడి బాధితులతో మాట్లాడారు. పటాన్ చెరు సాకి చెరువు సమీపంలో అక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ స్పందించారు. సామాన్య ప్రజల నిర్మాణాలకు సంబంధించి డాక్యూమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలని జీహెచ్ ఎంసీ అధికారులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. హైడ్రా కమిషనర్ తో పాటు పటాన్ చెరు జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇరిగేషన్ డీఈ రామస్వామి, తదితరులు ఉన్నారు.

మానవ అక్రమ రవాణాను అడ్డుకోవాలి

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

మల్కాజిగిరి, ఆగస్టు 31 (నిఘా న్యూస్): మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం పోలీస్ అధికారులు మరింత సమర్థవంతంగా పనిచేయాలని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగంలో ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఎన్.చంద్రబాబు రాచకొండ పరిధిలో మానవ అక్రమ రవాణా నిరోధం కోసం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 2024 లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ పనితీరు కనబరచినందుకు తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ లో జరిగిన రెండు రోజుల సెమినార్ లో మిస్టర్ డి జెలాలం టఫస్సే, చీఫ్ ఆఫ్ ఫీల్డ్ ఆఫీస్, యునిసెఫ్ ఇండియా నుండి అవార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా కమీషనర్ సుధీర్ బాబు నేరేడ్ మెట్ లోని రాచకొండ కార్యాలయంలో ఏహెచ్ టియూ ఇన్ స్పెక్టర్ చంద్రబాబును అభినందించారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడం కోసం మరింత సమర్థవంతంగా పనిచేయాలని, నూతన విధానాలు అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఎస్ఓటి మురళీధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో హైకోర్టు జడ్జి సూరేపల్లి పూజలు

పాలకుర్తి, ఆగస్టు 31(నిఘా న్యూస్): తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా శనివారం పాలకుర్తిలో పర్యటించారు. పాలకుర్తి మండల లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది హైకోర్టు జడ్జిని సాదరంగా ఆహ్వానించి సత్కరించారు. అనంతరం, మహాకవి బమ్మెర పోతన ఆలయాన్ని సందర్శించి పుష్ప గుచ్చం సమర్పించారు. హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందా, పోతన ఆడిటోరియాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com